వ్యవస్థాపకులు

**కీ||శే|| మునుగంటి శ్రీరామమూర్తి**

గౌరవ సంపాదకులు

**డా|| శ్రీమాన్ కొమాండూరి శేషాద్రి**

సంపాదకుడు

**మునుగంటి వెంకట్రావు**

**61వ సంవత్సరపు ప్రచురణ**

# గానకళ

సంగీత మాసపత్రిక

**అంతర్జాతీయ సంగీత మాసపత్రిక**

సంపుటి - 61 మే, జూన్ - 2023 సంచిక - 11,12












61వ సంవత్సరపు ప్రచురణ

# గానకళ

సంగీత మాసపత్రిక

అంతర్జాతీయ సంగీత మాసపత్రిక

30-1-29, రంగయ్యనాయుడువీధి, కాకినాడ - 533001, సెల్ : 9441488721

సహాయ సంపాదకులు

**శ్రీ వాసా గోపీనాధరావు**
విశ్రాంత ప్రిన్సిపాల్, సంగీత నృత్యకళాశాల, హైదరాబాద్

**శ్రీ కె.వి. బ్రహ్మానందం**
విశ్రాంతాచార్యులు, ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల, విజయవాడ

**శ్రీ మండలీక సీతారాఘవరావు**, చెన్నై

**శ్రీ జయంతి సత్యనారాయణ శాస్త్రి**, కాకినాడ

**సంపుటి - 61** **మే, జూన్ - 2023** **సంచిక - 11,12**

**సంపాదకవర్గం :**

శ్రీ ఆకెళ్ల మల్లికార్జునశర్మ
శ్రీ మల్లాది సూరిబాబు
శ్రీ పి.వి.ఎస్. శేషయ్యశాస్త్రి
డా॥ శ్రీమతి ద్వారం వి.జె.లక్ష్మి
డా॥ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం
డా॥ ఎమ్. పురుషోత్తమాచార్య
శ్రీ కె.ఎస్.ఆర్. బాలకృష్ణ శాస్త్రి
శ్రీ జొన్నలగడ్డ సూర్య ఈశ్వర ప్రసాద్
శ్రీ విష్ణుభట్ల శ్రీరామ చంద్రమూర్తి
విజయనగరం కుమారి డి. వర్ధని
డా॥ ఆర్. మాధురి దేవి
శ్రీమతి బురిడి అనూరాధ పరుశురాం
శ్రీ ఎమ్. వి. సింహాచల శాస్త్రి భాగవతార్
శ్రీ ఇ.వి.కృష్ణమాచార్యులు

**సారధ్య సంఘం :**

శ్రీ ఎం.ఎస్. శ్రీనివాస్
శ్రీ ఎన్.వి. రమణ
శ్రీ బి. మారుతీ రఘురామ్
శ్రీ ఎమ్. అచ్యుత రామయ్య
డా॥ శ్రీమతి టి. సూర్యకాంతం
శ్రీమతి నూలి వెంకట లక్ష్మీదేవి, M.A.,M.A.,M.A.
శ్రీమతి వై. రమాప్రభ, M.A., (Music)
శ్రీమతి ఎస్. సుబ్బలక్ష్మి, M.A.,M.A.,M.A. (Music)
శ్రీమతి పి. రమాదేవి, హనుమకొండ
శ్రీమతి ప్రభల రాజేశ్వరి
శ్రీమతి ఎ. భారతీదేవి, గుంటూరు
శ్రీమతి ఎమ్.వై. శేషురాణి, గుంటూరు
కుమారి మండపాక నాగలక్ష్మి

## ఈ సంచికలో....

| | | | పేజిలలో |
|---|---|---|---|
| 1. | "సంకల్ప శుద్ధి - సంగీత సిద్ధి" | - శ్రీ మల్లాది సూరిబాబు | 3 |
| 2. | "స్వరఝరి" 35 వత్సరాల సంగీత సేవ | - శ్రీ మోదుమూడి సుధాకర్ | 6 |
| 3. | నినువినా నామదెందు నవరసకన్నడ | - శ్రీ ఆలమూరు విజయభాస్కర్ | 8 |
| 4. | నారదీయ శిక్ష | - యం. ఆర్. శాస్త్రి | 11 |
| 5. | BHARAT RATNA M.S. SUBBBULAKSHMI | - Cdr G. Sriramarao | 16 |
| 6. | మృదంగ విద్వన్మణి' | - శ్రీమతి డా. మండపాక నాగలక్ష్మి | 22 |
| 7. | సంగీత సభల కార్యకలాపములు | - 'విహారి' | 23 |

## ముఖచిత్రం

1) ఆకాశవాణి విజయవాడ కేంద్రం ఏ గ్రేడ్ మ్యూజిక్ కంపోజర్ సంగీత విద్వాన్ శ్రీ మోదుమూడి సుధాకర్ గారి పదవీ విరమణ సన్మాన దృశ్యం.

3) కాకినాడ యంగ్‌మెన్స్ హాపీ క్లబ్ నిర్వహణలో జరిగిన పౌరాణిక నాటక కళాకారుల సన్మాన దృశ్యం.


2) సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి జయంతి ఉత్సవ సందర్భంగా జూన్ 2, 2023న సత్కారం పొందిన మార్దంగిక శిరోమణి. శ్రీ యల్లా వెంకటేశ్వరరావు సత్కారం అందజేస్తున్న శ్రీ సూరి వెంకటేశ్వర్లు గారు.

4) 17-06-2023, శనివారం వాడపల్లి శ్రీ వేంకటశ్వరస్వామి వారి ఆలయంలో జరిగిన వీణ కచేరీ సందర్భంగా... అయ్యగారి సత్యప్రసాద్, కె.యోగీశ్ గారలకు సత్కారం.

5) కాకినాడలో ప్రముఖ డోలు వాయిద్య విద్వాంసులు వెంటూరి వెంకటరామారావు గారికి సువర్ణ హస్తా కంకణాన్ని ప్రదానం చేస్తున్న సరస్వతీ గానసభ అధ్యక్షులు, ప్రముఖ ఆడిటర్, రొటేరియన్ శ్రీ కె.వి.యస్. ఆంజనేయమూర్తి.

Email : ganakalamagazine@yahoo.co.in **కు కళాకారులు, సంస్థలు వార్తలు, ఫోటోలు పంపవచ్చు.**

# "సంకల్ప శుద్ధి - సంగీత సిద్ధి"



మల్లాది సూరిబాబు

లోకంలో బ్రతుకు తెరువుకోసం పుట్టిన విద్యలు ఎన్నో ఉన్నాయి. నేర్చుకుంటే కొంతకాలం శ్రమపడి ఏదో ఒకటి సాధించవచ్చు. ఏ లోటూ లేకుండా సుఖంగా జీవనం సాగించవచ్చు. కానీ ఈ సంగీతవిద్య అలాంటిదికాదు. అన్ని విద్యలకంటే అతీతమై, భిన్నమైనది. ఎంత నేర్చుకున్నా ఇంకా ఎంతో కొంత మిగిలేవుంటే... విచిత్రమైన విద్య ''కామా''లే తప్ప ఫుల్ స్టాఫ్ లుండవు.

మనకంటే బాగా పాడేవారుంటారు. ఎక్కడో ఓ చోట పాడుతూనే ఉంటారు. బాగా పాడలేని వారూ కనిపిస్తూంటారు. నేర్చుకునేదానితో సరిపెట్టుకుంటూ తృప్తిపడి పోతూ సాధన జోలికే వెళ్ళరు. ఎంత నేర్చుకున్నా, తానో ''విద్యార్థినే'' అనే భావనతో నిత్యసాధన చేసే వారుంటారు. వీరి సంఖ్య సాధారణంగా తక్కువే. ఇటువంటి వారివల్లే సంగీతం వృద్ధి చెందుతుంది.

బాగా పాడేవారితో పోల్చుకుని ఉత్తమ స్థాయికి చేరుకోవాలనుకునేవారికి జ్ఞానమార్గాలు ఎప్పుడూ తెఱిచే ఉంటాయి. అది లేనివారికి రానిది రాదు. పోనిది పోదు. మంచి సంగీతానికి ప్రమాణం మనబుద్ధే 'నాకంతా తెలుసు'! అనుకుంటే యింక తెలియవలసినవంటూ ఉండవు. తెలుసుకోవాలనే కోరికా పుట్టదు. ధనసంపాదనకో తృప్తి వుండాలి. అత్యాశ అనర్థానికి హేతువు కూడా!. కానీ సంగీతార్జనకు ఇది వర్తించదు.

నాతండ్రి కీ.శే. మల్లాది శ్రీరామమూర్తిగారే నాకు మొదటి సంగీత గురువు. మా తాతగారి కుటుంబంలో మా నాన్నగారికి తప్ప ఏ ఒక్కరికీ సంగీత వాసన లేదు. ఆ ఊసే లేదు.

హరికథా పితామహుడైన ఆదిభట్ల నారాయణ దాసుగారి హరికథా గానం వినీ వినీ, నాన్నగారికి సంగీతంపై ఆసక్తి పుట్టింది. ఏకా సుబ్బారావు (సంగీత విద్యాదర్పణం రచయిత) సంగీత మార్గదర్శి. తనకు తానే గురువై నేర్చుకున్నారు.

నేను 1970 లో రేడియోలో ఎనౌన్సర్ గా అడుగుపెట్టిన అనతికాలంలోనే ఆకాశవాణి అనంతమైన సంగీతాన్ని వినేలా చేసింది.

నాకు తెలిసింది గోరంత. తెలియవలసినది కొండంత అనుకున్నాను. ఎందరో సంగీత విద్వాంసుల సంగీతం ప్రత్యక్షంగా విన్నాను. పరిచయాలు కూడా పెంచుకున్నాను. నా సంగీతస్థాయిని ఎప్పటికప్పుడు పరీక్ష చేసుకుంటూవచ్చాను. వివిధ భారతిలో ఉద్యోగం

కావటంతో వివిధ ప్రాంత సంగీత రీతులు కూడా వినే ముచ్చట కూడా తీరింది. ఆ ఉద్యోగం అన్నీ కూర్చుని వినేలా చేసింది. అదోవరం. నాకు మాత్రమే దక్కిన అదృష్టం. కర్ణాటక సంగీత మూర్తులు ముగ్గురు. నా సంగీత యాత్రను సుసంపన్నం చేయడానికి చేసినవారు కూడా ముగ్గురే.

ఒకరు మూల విరాట్ డా. శ్రీపాద పినాక పాణిగారైతే, ఉత్సవ మూర్తులుగా నేదునూరి, వోలేటి గారలు కనిపించేవారు. ఈ ముగ్గురికీ సంగీతం ఉపాసనా విద్య. ఊపిరి ఉన్నంతవరకూ పాడాలి. సాధ్యమైనంతవరకూ నేర్చుకున్నదంతా శక్తివంచన లేకుండా అర్హులకు నేర్పాలని భావించిన సంగీత ఋషి పినాకపాణి.

అనంతమైన సంగీతాన్ని, ఓపికతో అవకాశమున్నంతవరకూ నిత్య సాధనతో, పాడి తరించాలనుకునే సంగీతపిపాసి శ్రీ నేదునూరి. నేర్చుకునేదశలో చేయవలసిన సాధనంతా నిక్కచ్చిగా చేసేసి, దివ్యమైన సంగీతానందంతో బాటు నాదసిద్ధిని సొంతం చేసుకున్న నాదయోగి నా గురువు శ్రీ వోలేటి.

ఈ ముగ్గురే నాకు, నా పిల్లలకూ మార్గదర్శకులు.

త్రివేణీ సంగమం వంటి సంగీత ధారామృతాన్ని ఈ ముగ్గురిలోనూ ప్రత్యక్షంగా అనుభవించిన అదృష్టవంతుణ్ణి.

''పాట సామాన్యంగా ఉంటే సరిపోదు. అసామాన్యంగా ఉండాలని కోరుకునే సంగీత రసికులు మెచ్చే సంగీతం వినిపించిన దక్షిణాది సంగీత విద్వాంసులే ఈ ముగ్గురికీ ఆదర్శం.

కీర్తన పాఠంలోనూ, రాగాలాపన, నెరవు వంటి అంశాలలో ఏయే విద్వాంసుడు ఎలా పాడేవాడో, వారి ప్రజ్ఞాప్రాభవమేమిటో ప్రసిద్ధమైన కీర్తనలు అనుభవపూర్వకంగా పాడి వినిపించే వారు డా. పాణిగారు. కీర్తనపాఠం బాగుంటే రాగం కూడా అదే స్థాయిలో ఉంటుందనేవారు.

యించుమించు రెండున్నదశాబ్దాల పాటు ఈ ముగ్గురితోగల నా సాన్నిహిత్యంతో వారు చెప్పినవి నేను గుర్తు పెట్టుకున్నవి కొన్ని, క్యాసెట్స్ లో భద్రపరచుకున్నవి మరికొన్నీ. యిప్పుడు ఒక్కొక్కటీ వింటూ, ఆ విషయాలు మీతో పంచుకోవాలనిపించింది. ఇవి కేవలం చదివి పక్కన పెట్టేవికావు. అవకాశముంటే ఆచరించగలిగేవి. యిలాంటివి అనుభవం కలిగిన విద్వాంసులు వల్ల మాత్రమే తెలుసుకునే అవకాశముంటుంది. అందరూ చెప్పలేరు. విని తెలుసుకోవాలనే జిజ్ఞాస కలిగిన సంగీతరసికులకూ, అధ్యాపకులకూ, విద్యార్థులకూ ప్రయోజనం ఉంటుందనే ఆశతో వ్రాస్తున్నాను. పినాకపాణిగారు తన గురువైన మైసూర్ బి. లక్ష్మణరావు దగ్గర ప్రాథమిక సంగీతాభ్యాసం మొదలుపెట్టి, కృతులు పాడగలిగే స్థాయికి చేరుకున్నారు. పైగా వీరి సోదరి నేర్చుకుంటున్నప్పుడు ఆమె ప్రక్కన కూర్చుని విని, నేర్చుకోవటమే విశేషం. మైసూర్ కరిగిరి రావు శిష్యుడైన లక్ష్మణరావు వల్ల పాణిగారికి నిండైన అనుస్వర సహిత గమకంతో నొటేషన్ వ్రాసే అలవాటు అబ్బింది.

స్వరానికీ, సాహిత్యంలోని మాటలకూ గల సంబంధం, ప్రతి స్వరాన్ని ఎలా విరిచి వివరం తెలిసి పాడితే రాగ భావం వస్తుందో అలా పాడి వివరించేవారు. అప్పుడు తెలిసింది. కాగితంపై కనిపించే స్వరం పాడబడదు పాడే స్వరం వ్రాయబడదని. సంగీత ప్రతిభకు అదే మూలం. నాంది. దాని పేరే ''మనోధర్మం'' గురుముఖంగా మాత్రమే తెలుసుకునే రహస్యమిది. కీర్తన పాడుతున్నప్పుడు స్వరాల అమరికతో ఆయామాటలకు నిర్ధిష్టమైన 'లయ' ఏర్పడుతుందని చెప్తూ ఉదాహరణగా ఎన్నో కీర్తనలు పాడి వివరించేవారు. ముఖ్యంగా అనుస్వర సహితంగా రాసిన నొటేషన్ ను సింపిల్ గా మార్చుకుంటూ పాడే విధానం నన్ను ఆశ్చర్యపరిచేది. కీర్తన పాడినట్లుగా స్వరం పాడటం విశేషం.

కాంభోజి రాగంలో ఆదితాళంలో త్యాగరాజ కీర్తన నేర్పుతూ నొటేషన్ వివరిస్తూ గమకాలను అర్థం చేసుకునే విధానం కూడా పాడి వినిపించేవారు.

ఉదా :

సా ; ద రి స నీ దా మ ప మ ని దా , ని

శ్రీ . ర . . ఘు వ . . . రా

ద పా , దా ని ద పా ద ప ప మ ద ప

ప్ర మే . . . . . య . . . .

ప మ మా , గ ప మ మ గ గా ప పా

. . . . మా . . . . . మ వ

ఈ నొటేషన్ ను సింపిల్ ఫై చేసుకుని పాడితే యిలా వుంటుంది.

సా ; ; నీ దా మ ప మ ని దా పా దా పా మా

శ్రీ ర ఘు వ . . . ర ప్ర మే . య

; మ గా ప దా

మా . మ వ

కీర్తన పాడినట్లుగా నొటేషన్ చూసి పాడలేని వారికీ పద్ధతి సాధ్యంకాదు.

వినికిడి జ్ఞానంతో పాడగలిగేవారికి రాగభావంతో అధ్యయనం చేసి పాడవీలుకాదు.

కృతి సర్వసామాన్యమైన సంగతులతో ఉంటే నొటేషన్ కూడా సింపిల్ గానే ఉంటుంది. అందరికీ అర్థమౌతుంది.

విద్యార్థికులు పాడే నొటేషన్ సింపిల్ గా ఉండదు.

మంచి మంచి రవ్వజాతి సంగతులతో, చక్కని లయ విన్యాసాలతో ఉన్న పాఠంతో నొటేషన్ వ్రాస్తే కాస్త కష్టంగా ఉన్నా ప్రయత్నం చేయాలి. అపుడు మన పాట విద్వాంసులకు నచ్చుతుంది.

స్వరజ్ఞానం, లయజ్ఞానం ఈ రెండూ ఉన్న ఎవరికైనా ఎంతకష్టమైన నొటేషన్నైనా అర్థం చేసుకోవడం సాధ్యమే.


భాషకు షార్ట్ హ్యాండ్ ఎలాగో పాటకు నొటేషన్ అలా సహకరిస్తుందనే వారు పాణిగారు.

(సశేషం)

# "స్వరఝురి"
## 35 వత్సరాల సంగీత సేవ



- మోదుమూడి సుధాకర్
9885183988. విజయవాడ




ఆనాడు...పాతికేళ్ళ నా పెద్దకూతురు పుట్టినరోజు పండుగను పాతిక రోజులపాటు అత్యంత వైభవంగా చేయ నిశ్చయించాను. ఎన్నో కష్ట నష్టాలకోర్చి, అన్నీ నేనై, పెంచి,పెద్దచేసిన కూతురుకి పాతికేళ్ళు నిండితే ఆ మాత్రం వేడుక చేయకపోతే ఎలా? అందుకే.. ఆరునెల్ల ముందుగానే ఘంటసాల సంగీత కళాశాలను వేదికగా నిర్ణయించుకొని, అద్దె మొత్తం కట్టేశాను. రోజుకొక్కటి చొప్పున పాతిక రోజులూ పాతిక సంగీత కచేరీలు, పాతిక మంది సంగీత సభానిర్వాహకులకు సన్మానాలూ ఏర్పాటుచేశాను. మొదటిరోజు నాదస్వర కచేరీతో పండుగ శుభారంభమయింది.

ఇంతకీ.. నా పెద్దకూతురు పేరు మీకు చెప్పలేదు కదూ... అదే.. 'స్వరఝురి'.. బెజవాడలో 1988 లో విభవనామ సంవత్సర ఆరంభ శుభవేళ ప్రభవించిన సంగీత సభ అది. మా అమ్మాయి శ్రుతిరంజని కన్నా ముందు పుట్టింది కనుక, నా మానస పుత్రిక 'స్వరఝురి'ని, 'సుధాకర్ పెద్దకూతురు' అంటారు గురువుగారు అన్నవరపు రామస్వామిగారు.నిజంగానే అలాగే చూసుకున్నాను నేనుకూడా.

నా శిష్యులు, శ్రేయోభిలాషులు, సభ్యులతో కూడిన ఆహ్వాన సంఘం తోడ్పాటుతో, 2013 వ సంవత్సరం ఫిబ్రవరి 9 నుండి మార్చి 5 వరకూ 25 రోజులపాటు అత్యంత వైభవంగా నేను నిర్వహించిన 'స్వరఝురి రజతోత్సవ వేడుకలు', బెజవాడ సంగీత చరిత్రలో రికార్డుగా నిలిచిపోయాయి.

ఆవేడుకలలో ఒకరోజు... చెన్నై విద్వాంసుల కచేరీ... వారిని ఆ రోజు తెల్లవారుఝామునే రైల్వేస్టేషన్ కి వెళ్లి రిసీవ్ చేసుకొని, బందర్ రోడ్ లోని ఒక హోటల్లో దింపాను. వారు దుర్గగుడి చూస్తామంటే, నా కారులోనే తీసుకువెళ్ళి, దర్శనం చేయించి, తిరిగి హోటెల్ లో దింపుతూ, 'సాయంత్రం

అయిదున్నరకల్లా సిద్ధంగా ఉండండి, నేనువచ్చి, కచేరీ వేదిక దగ్గరికి మిమ్మల్ని తీసుకువెళతాను' అని చెప్పి, ఇంటికి వచ్చాను.

సాయంత్రం, అనుకున్న సమయానికే హోటల్ కి వెళ్ళాను. అయితే, ఆ విద్వాంసులు తయారై, బయలుదేరేసరికి ఆలశ్యం అయింది. సమయం ఆరుగంటలు కావస్తోంది. రోజూ ఆరుంపావుకే కార్యక్రమం ప్రారంభం చేస్తున్నాము. నేనువెళ్ళి, సభను ప్రారంభం చేయాలి. అక్కడినుండి వేదిక సుమారు 3 కిలోమీటర్ల దూరం.. ఆలోచిస్తూ కారును నడుపుతున్నాను. ఇంతలో బందరు రోడ్డుపై యమభటుల్లా ట్రాఫిక్ పోలీసులు అడ్డంగావచ్చి, కారును ఆపారు.

అసలే ఆలశ్యమయిందనే కంగారులో ఉన్న నేను,వారు అడిగిన సీబుక్, లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యుషన్ చెక్ వగైరా అన్నీ త్వరగా తీసి చూపి, 'మాకు చాలా అర్జంటు పని ఉంది..పంపించమని' వేడుకున్నాను.అయితే, వారు, నానుండి ఆశిస్తున్నది వేరు..... అక్కడ ఉన్న కానిస్టేబుల్ నాతో..'కారు అద్దాలకున్న ఫిల్మ్ పరీక్షించాలి. పక్కన పెట్టండి...' అన్నాడు.' నియమాలకు లోబడే అవి ఉన్నాయని'చెప్పినా వారు వినలేదు.

సమయం చూశాను.ఆరుగంటలు దాటుతోంది. అక్కడ సభలో అందరూ కచేరీకోసం ఎదురుచూస్తూ ఉంటారు. నావలన ఆలశ్యం కాకూడదు. ఇంత వ్యయప్రయాసలకోర్చి ఏర్పాటుచేసుకున్న కచేరీకి ప్రతి నిమిషమూ విలువైనదే. ఇక్కడ.. పోలీసులు, నాముందు ఆపిన వాహనచోదకులతో బేరసారాల్లో మునిగిపోయారు.

ఇక, నేను ఒక నిర్ణయానికొచ్చేశాను. కారుని ప్రక్కన పెడుతున్నట్లు నటిస్తూ, ముందుకు నడిపి, ఒక్కసారిగా గేరుమార్చి, వెనక్కి చూడకుండా ముందుకు పరిగెత్తించాను. ఆ క్షణంలో నా మనసులో, సమయానికి వేదికకు విద్వాంసులను చేర్చాలనే ఆలోచన తప్ప మరేదీలేదు. సరిగ్గా పది నిమిషాలలో వేదిక ముందు ఉన్నాము. సరాసరి వారిని వేదికనెక్కించి, సభను ప్రారంభింపచేశాను. కచేరీ ప్రారంభమైంది.

క్రింద కూర్చొని, అప్పుడు ఆలోచించాను... నిజంగా నేను ఇందాక ఎంత సాహసం చేశాను? ట్రాఫిక్ పోలీసులు నా కారు వెంటపడి, పట్టుకుంటే ఏమి జరిగేది? వారు కారు నెంబరు నోట్ చేసుకున్నారేమో!... ఆలోచిస్తే ఒక్కక్షణం భయమనిపించింది.

అయితే, కమ్మగా వేదికపైనుండి వినిపిస్తున్న సంగీతం నా ఆలోచనలకు తెరవేసింది. సకాలంలో అందరికీ శ్రవణానందం కల్గించినందుకు తృప్తిగా గాలిపీల్చుకున్నాను.

నా అదృష్టం కొద్దీ ట్రాఫిక్ పోలీసులనుండి తర్వాత ఏ నోటీసులూ నాకు రాలేదు...'అంతా ఈశ్వరానుగ్రహం' అనుకున్నాను.

35 ఏళ్ళుగా, నెలనెలా 'స్వరఝరి' కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేను, అటువంటి అనుభవాలను ఎన్నింటినో చవిచూశాను.. ఆనందంగా వాటిని గుండెలో దాచుకున్నాను....

# నినువినా నామదెందు నవరసకన్నడ

- ఆలమూరు విజయభాస్కర్



కవులు, వాగ్గేయకారులు కవిత్వాన్ని సంగీతకళాఖండాలను సృష్టించే ప్రక్రియ ఎంతో అద్భుతమైనది. మనము జాగ్రత్తగా పరిశీలిస్తే, మొట్టమొదట ఈ కళాకారులలో ఒక సృజనాత్మకభావన (Creative Urge) ఉద్భవిస్తుంది. ఆ సమయములో కొన్నిసార్లు వారు తమ మేధస్సుతో, మరికొన్నిసార్లు తమ హృదయముతో కళాసృష్టి చేస్తారు.

వారి మేధాశక్తినుండి ఆవిర్భవించిన కళాఖండాలలో మనకు కళాకారులయొక్క సంగీతసాహిత్యపాండితీప్రకర్ష దృగ్గోచరమై, మనను సంభ్రమాశ్చర్యచకితులనుచేసి వీరాద్భుతరౌద్రరసాల అనుభవం కలిగిస్తుంది.

కానీ వారి హృదయాంతరాళములనుండి ఉద్భవించే నవరసమయ భావవాహినిలో సంగీతసాహిత్యములు అంతర్వాహినులై, ఆ రసప్రవాహం మనను ఆనందాబ్ధిలో ఓలలాడిస్తుంది. అటువంటి కృతులలో మనకు కేవలం త్యాగరాజస్వామి, వారి హృదయభావముమాత్రమే కానవస్తాయి..... సంగీతసాహిత్యాలు కానరావు.

'ఈ కృతి త్యాగరాజరసప్రస్థానములో ముఖ్యమైన మైలురాయి. తొలిదశలో "హరి నేనెందు వెతుకుదురా" అని దుఃఖించిన త్యాగరాజు, ఈ కృతిలో "ఎందెందు వెదకిచూచిన అందందే కలడు" అని చెప్పిన ప్రహ్లాదునివలె "నేను ఎచట చూచినను నీవైయున్నదే" అని చెప్పగలిగే తాదాత్మ్యస్థితిని చేరుకోవడం మనము దర్శించగలము.

ఇప్పుడు ఈ కృతిలో త్యాగరాజహృదయధ్వనిని విందాము....

**ప॥ నిను వినా నా మదియెందు నిలువదే శ్రీ హరి హరీ నినువినా**

ఈ కృతి పల్లవిలో త్యాగరాజస్వామి తన మనఃస్థితిని శ్రీహరికి తెలుపుకుంటున్నారు. అంతేకాదు, తనకు ఈ తాదాత్మ్యం ఎందువలన కలిగినదో, తనలోతాను విశ్లేషించుకుంటున్నారు. ఈకృతి త్యాగరాజస్వామి ఏకాంతములో రామునికి చేసుకున్న ఆత్మనివేదనమువంటిది.

"ఓ రామా! నీయందుతప్ప నా మనసు దేనియందునూ నిలువటంలేదు సుమా!" అని త్యాగరాజస్వామి ప్రకటించిన ఆశ్చర్యములో మనకు అద్భుతరసానుభవము కలుగుతుంది. ఈ మనఃస్థితి తనకు ఎందుకు కలిగినదో మిగతాకృతిలో విశ్లేషిస్తారు త్యాగరాజస్వామి...

అ. **కనులకు నీ సొగసెంతో క్రమ్మియున్నది గనుక** (నిను)

ఈ అనుపల్లవిలో కొందరు "క్రమ్మియున్నది" కి బదులు "నిండియున్నది" అని పాడుతారు.... కాని "క్రమ్మియున్నది" ఎంతో భావస్ఫోరకముగాయున్నదని నా అభిమతము.

సురాపానముచే మానవులకు మైకము క్రమ్మినపుడు, వారు ప్రాపంచిక విషయములపై దృష్టి నిలుపలేరు. అదేవిధముగా రామనామ రసపానముచే మత్తుడైన త్యాగరాజస్వామి కన్నులకు రాముని సొగసు ఒక మత్తువలె క్రమ్మియున్నది అని భావిస్తున్నారు....

అందుకే కాబోలు, "నీ సొగసుతప్ప నాకనులకింకేమీ కనబడటంలేదు కనుకనే నామనసు వేరెందూ నిలువదు రామా!" అని రామునికి విన్నవిస్తున్నారు...

చ1. **నీదుకథలువీనులందునిండియున్నదిరామ శ్రీ-ద నీ నామము నోట చెలగియున్నది గనుక** (నిను)

నీదు కథలు వీనులందు నిండియున్నది రామ

కృతిచరణములలో త్యాగరాజస్వామి తన మనఃస్థితిని తార్కికంగా వివరిస్తారు.... మానవుని మనసు శబ్దస్పర్శరూపరసగంధములను కర్ణములు, చర్మము, నేత్రములు, రసన, నాసిక అను పంచేంద్రియాల నుండీ విషయసంగ్రహణచేసి, వాటిద్వారా వివిధమనోభావాలను ఉత్పన్నంచేస్తుంది. ఇక్కడ చర్మము, నాసిక తప్ప తక్కిన మూడింటినుండి రామవిషయములనే త్యాగరాజస్వామి మనసు గ్రహిస్తున్నది....

అదేవిషయాన్ని రామునికి వివరిస్తున్నారు స్వామి....

"ఓ రామా! నేను నిత్యమూ నీ కథలనే వింటున్నాను కావున నా చెవులనిండా నీ కథలే నిండియున్నాయయ్యా!

శ్రీద! నీ నామము నోట చెలగియున్నది గనుక

శ్రీద అంటే లక్ష్మిని అనగా సంపదలు ప్రసాదించువాడా అని సామాన్యార్థము. కాని ఈ సంబోధనలో "భక్తిసామ్రాజ్యలక్ష్మీప్రదాతా" అని త్యాగరాజహృదయభావము.

అదేవిధముగా నేను అనవరతమూ నీనామజపమే చేయుచున్నాను కనుక నీ నామమే నా నోటిలో నిండి యున్నదయా! కావున నా కర్ణములు, రసన నీ విషయములనే నా మనసుకు చేరవేయుచున్నవి...

అందుకేకాబోలు నామనసు నిన్నుదక్క వేరొక్క విషయమున నిలువకున్నది" అని తనలోతాను వితర్కిస్తూ, రామునికి చెప్పుకుంటున్నారు...

చ2. **నేనుయెచట జూచినను నీవైయున్నది రామ భాను వంశ తిలక నీదు భక్తుడనుచు పేరు గనుక** (నిను)

నేనుయెచట జూచినను నీవైయున్నది రామ!

ఈ చరణములో మనకు రామభక్తిశిఖరాన్ని అధిరోహించిన త్యాగరాజస్వామి కనబడతారు. ఆ శిఖరమునుండి ఆయనకు ఎటుచూచినా రాముడే దర్శనమిస్తున్నాడు.

ఇదేవిధంగా ప్రహ్లాదుడు తన తండ్రియైన హిరణ్యకశ్యపునకు ఎక్కడ చూచినా తనకు కనబడే హరిగురించి వివరిస్తాడు:

**కలడంబోధి గలండు గాలి గలడాకాశంబునుం గుంభినిన్గ లడగ్నిన్ దిశలం బగళ్ళ నిశలన్ ఖద్యోత చంద్రాత్మలన్ గలడోంకారమునం ద్రిమూర్తుల ద్రిలింగ వ్యక్తులందంటన్ గలడీశుండు కలండు తండ్రి! వెదకంగానేల నీ యా యెడన్**

అందుకే త్యాగరాజస్వామిని దగ్గరగా చూచిన ఆయన శిష్యుడు వాలాజీపేట వెంకటరమణ భాగవతార్ గారు తన శ్లోకములో "**భక్తివిషయే ప్రహ్లాదయేవ స్వయం**" అని తన గురువుగారిని కీర్తించారు.

భానువంశతిలక!

తరుణిముఖసౌందర్యాన్ని ఇనుమడింపజేసేది తిలకము. అటువంటి సుందరి వదనాన్ని చూడగానే, మనదృష్టి తిలకముపైనే పడుతుంది. అదేవిధంగా, సూర్యవంశము అని తలచుకోగానే, మనకు మొదట రాముడే గుర్తుకువస్తాడు. అందుకే రాముని త్యాగరాజస్వామి 'ఇనకులతిలకా! అని సంబోధిస్తారు.

నీదు భక్తుడనుచు పేరు గనుక నినువినా

ఇక్కడ త్యాగరాజస్వామి రామునితో చమత్కరిస్తున్నారు... ఓ రామా! ఈ ప్రపంచము నాకు 'రామభక్తుడని' ముద్రవేసినది సుమా. ఇదికూడా ఒక కారణం నిన్ను విడచి నా మనసు ఎందునూ నిలువకపోవడానికి... అని హాస్యోక్తులాడతారు.

చ3. **కపటమౌ మాటలెల్ల కమ్మనైనది రామ నా తపముయొక్క ఫలము నీవే త్యాగరాజసన్నుత** (నిను)

ఇక్కడ త్యాగరాజస్వామి రాముని "ఓ రామా! నన్ను రక్షించేవిషయములో "తొందరగా రక్షించెదనులే" అని కమ్మనైన కపటపు మాటలాడకుము. నేను కేవలము నిన్నుచేరుటయే లక్ష్యముగా తపమునొనరించుచున్నాను. కావున ఓ త్యాగరాజుచే బాగుగా భజించబడే రామా! నా మనఃస్థితిని చూచి నాకు మోక్షమొసంగుము" అని వేడుకుంటున్నారు...

త్యాగరాజహృదయభావము:

ఓ రామా! నేను నీనామమే జపించుచున్నాను. నీ కథాశ్రవణమేచేయుచున్నాను. నాకనులకు నీసౌందర్యమే కమ్మియున్నది. కావున నామనసు నీయందే స్థిరముగా నిలచియున్నది. నా చుట్టువారంతా నాకు రామభక్తుడని ముద్రకూడా వేసితిరి. ఇక నీవే నాభక్తితత్పరతను గ్రహించి, నాతో రక్షించెదనని కల్లబొల్లి మాటలాడక, నిన్నే పూజించే త్యాగరాజుకు మోక్షలక్ష్మినొసంగుము.

★ ★ ★

# నారదీయ శిక్ష

యం. ఆర్. శాస్త్రి

దీనిని నారదుడు రచించెను, ఇది ఒక లక్షణ గ్రంథము. దీని రచనా కాలము వైదిక యుగము యొక్క ఆఖరు చరణము. దీనిని వైదిక సంగీతము యొక్క వ్యాకరణ గ్రంథ మని చెప్పాలి. దీనిలోని సూత్రాలు ఆధునిక సంగీతానికి కూడా అన్వయిస్తాయి.

**1. ఆధాతః స్వరశాస్త్రాణాం సర్వేషాం వేద నిశ్చయ ఉచ్ఛ నీచ విశేషాధిః స్వర నృత్యం ప్రవర్తతే"**

స్వరము యొక్క మూలధ్వని ఓంకారమైనట్టయితే ఊర్ధ్వ మధ్య అధో స్థానాల ఉపాధి నుండి ఉదాత్తాది భేదాలు ప్రాప్తించాయి. ఆధునిక సంగీతములో అయిదు స్వరాలకు తక్కువ కాకుండా రాగాలేర్పడినవి. కాని నారదశిక్షలో నాలుగు స్వరాలు మాత్రమే యివ్వబడెను.

**2. ప్రమాణం : "ఆర్చికం గాధికం చైవ సామి కత్వాస్వరాంతరం / కృతాంతే స్వరశాస్త్రాణాం ప్రయోక్తవ్యం విశేషతః"**

ఏక స్వరంలో ఋగ్వేదము (ఆర్చికం) రెండు స్వరాలలో యజుర్వేదమూ, మూడు స్వరాలలో సామవేదమూ పాడబడు తున్నవి.

**3. ఏకాంతరస్వరోధ్యుక్షు । గాధాసుద్వ్యంతరః॥ స్వరః సామసూత్ర్యాంతరం విద్యాదేతావత్ స్వర తోత్తరం"** ఏక స్వరము నుండి ఉచ్ఛ నీచ మధ్య భేదాలచే సప్త స్వరోత్పత్తి అయినది.

**4, 'ఉరః కంఠ శిరచ్చైవ స్థానాని త్రీణివాఙ్మయే సవనాన్యాహురేతాని సామవాప్యర్ధతోఽతరం"** వైదిక కాలములో తాన, రాగ, స్వర, గ్రామ, మూర్ఛన ప్రయోగం ఉన్నది.

**5. "తాన రాగ స్వర గ్రామ మూర్ఛనానాంతు లక్షణం । పవిత్రం పావనం పుణ్యం, నారదేన ప్రకీర్తితం - సామవేదేషువక్ష్యామి, స్వరాగాం చరితంయధా"** (2 కండిక. శ్లో. 1) నారదుడు స్వరమండల శబ్దప్రయోగము చేసెను. దీనిలో 3 గ్రామాలు, 21 మూర్ఛనలు, 49 తానములు ఉన్నవి. ఈ సమూహమే స్వర మండలం – షడ్జాది స్వరనామం వర్తమాన ప్రచారిత స్వరాల అనురూపం.

**"షడ్జశ్చ ఋషభశ్చైవ గాంధారోమధ్యమస్తథా**

**పంచమీ ధైవత శ్చైవ । నిషాదః సప్తమస్వరః"**

**ఇతిగ్రామః : షడ్జ మధ్యమ గాంధారస్త్రయో గ్రామాః**

**ప్రకీర్తితః భూర్లోకజ్జాయతే షడ్జో। భువర్లోకాచ్చ మధ్యమః। స్వర్గన్నాన్యత్ర గాంధారో। నారదస్య మతః యధా। స్వరరాగ విశేషణ। గ్రామ రాగ ఇతిస్మృతాః"**

షడ్జ గ్రామోత్పత్తి భూలోకము నుండి, మధ్యమం భువర్లోకము నుండి, గాంధారము స్వర్గలోకము నుండి ఆయెను నేడు గాంధార గ్రామం లుప్తమైంది. స్వర విశేష సమూహముచే గ్రామ రాగా లుధ్భవమగుచున్నవి.

మధ్యమ గ్రామానికి 20 తానులు, షడ్జ గ్రామానికి 14, గంధార గ్రామానికి 15 వెరశి 49. నారదుని కాలములో గంధార గ్రామం ప్రచారములో నుండెను. విశతిర్మధ్యమ గ్రామో। షడ్జ గ్రామే చతుర్దశా తానాన్ పంచదశేచ్చాంతి గంధార గ్రామమాశ్రితాన్

**మూర్ఛన వివరణ :** నందీ విశాలా సుముఖీచిత్రే చిత్రవతీసుఖా, బలాబాధ విజ్ఞేయా, దేవానాం సప్తమూర్ఛనా" ఈ మూర్ఛనలకు దేవతలు గలవు. పితృగణ. ఋషి గణములకు 14 మూర్ఛనలు గలవు. 1. ఆపయాయనీ విశ్వమృతా చంద్రహోమాకపర్దినీ, మంత్రీచార్వతీ చైవ పితౄణాం సప్తమూర్ఛనా । షడ్జేతు త్తర మంద్రాస్యాత్ । ఋష మేచా బిరుద్ధతా। అశ్వక్రాంతాతుగాంధారే, తృతీయా మూర్ఛనా స్మృతా! మధ్య మేఖలు సౌవీరా । హృష్యకాపంచ కామేస్వరే । ధైవతా చాపివిజ్ఞేయా । మూర్ఛనా త్యుత్తరాయతా । నిషాదాద్రజనీ విద్యాదృషిణాం సప్తమూర్ఛనాః ఉపజీవంతి గంధర్వాదేవానాం సప్తమూర్ఛనా ।

సంగీతానికి దశ విధ గుణాల విషయము నారదశిక్షలో నివ్వబడెను.

**"గాయనస్యతు దశవిధ గుణావృత్తిః ।**
**తధ్యధా రక్తం, పూర్ణమలంకృతం ప్రసన్నం వికృష్టం,**
**శుక్షణం సమం, సుకుమారం మధుఁ మితిగుణాః**
**తత్రరక్తంనామ వేణు వీణా స్వరాణామేకీభావే రక్తముచ్యతే"**

స్వర సంయోగ సందర్భములో వేణు వీణాది యంత్రముల నుండి వచ్చే భిన్న స్వరాల నేకీకరణము చేయుట రక్తమనబడును.

**2. పూర్ణంనామ స్వరశృతి పురాణ్ఛందః । పాదా క్షర సంయుక్తాత్ పూర్ణముచ్యతే** గాయకులు పాడునపుడు స్వర, శ్రుతి, ఛంద పాదాక్షరాలను సరిగా ఉచ్చరించాలి.

**3 అలంకృతనామ "ఉరశిశిరసి కంఠాయుక్తమిత్య లంకృతం"** మంద్ర మధ్య తార భేదాలకు నీచ, మధ్య. ఉచ్చ స్వరాలను వాడాలి. దీనిచే మానసోల్లాసం వచ్చును.

**4. ప్రసన్నం మనను వికసింపజేసేది.**

**5. వ్యక్తంనామ పదపదార్థ ప్రకృతి వికారాగమ లోపకృత్తద్ధిత సమాస ధాతునిపాతోపసర్గ స్వర లింగ వృత్తివార్తిక విభక్త్యర్థవచనానాం సమ్య గుపపాదనే వ్యక్తమిత్యుచ్యతే"** గానములో శ చ్చారణ చేయునపుడు స్పష్టంగానూ, భావం వ్యక్త మయ్యేటట్లు ఉండాలి,

**6. వికృష్టం - "నామ ఉచ్చైరుచ్చారితం । వ్యక్త పదాక్షరమితి వికృష్టస్వరం"**

స్వరోచ్చారణను ఉచ్చతరముగా చేసినా అక్షరాలను విడమర్చి చదవాలి.

**7. "శ్లష్ణంనామ ముద్భూతమ విలంబిత. ముచ్చనీచ- ప్లుత, సమాహార, హేల తాళోపనయాదీభిరుప పాదం నాదిభిః శ్రష్టమిత్యుచ్యతే"**

తావిలంబితల యాదిప్లుత హ్రస్వ ఉచ్చనీచాదులు శుద్ధ తాళములో పాడవలెను

**8. సమం : "సమంనామ ఆవాప, నిర్వాప ప్రదేశ ప్రత్యంతర స్నానానాం సమాసః సమతు చ్యతే"**

అసంపూర్ణ ఉచ్చారణ, న్యూన ఉచ్చారణ గీతలోని విశేష భాగాలు – భిన్న అంశాలనూ నేకత్రితం చేయుట

**9. సుకుమారం : "నామ మృదుపద వర్ణ స్వర కుహ రణ యు క్తం । సుకుమార మిత్యుచ్యతే"**

పద వర్ణ స్వరాలను కోకిల స్వరమువలె మృదువుగా పాడుట.

**10. మధురం : "నామస్వభావోపనీత, లలితపదాక్షర గుణసమృద్ధం మధురమిత్యుచ్యతే"**

పద వర్ణాలను మధురంగా నుచ్చరించాలి. పై జెప్పిన వానికి విరుద్ధంగా పాడుట.

**11. శంకితం : "భీతముదృష్టమ వ్యక్తమను నాసి - కం, కాకస్వరం, శిరసిగతం, తథాస్థాన వివర్జితం. విస్వరం, విరసంచైవ విశ్లిష్టం, విషమాహతం... వ్యాకులం, తాళహేనశ్య గీతిరోషాశ్యతుర్దశ."**

సంశయం, భీతి, క్రోధం, నాసికాధ్వని, కర్కశము. అతి హెచ్చు గాత్రం, అవిధిపూర్వకం, అపశ్రుతి. పదసంబంధరహితం, విషమాఘాతం, అతిద్రుతగతి, విచారం, బేతాళం, రసహీనం అనునవి పదునాల్గు దోషాలు,

శ్రోతల మనోవృత్తిని బట్టి వీటిని నాల్గు తరగతులుగా విభజించారు.

**ఆచార్యాః సమామిచ్ఛంతి పదచ్ఛేదంతు పండితాః। స్త్రీయోమధుర మిచ్ఛతి వికృష్ణమిత రేజనాః**

శాస్త్రాభిజ్ఞుల కొరకు తాళ, లయ స్వరాలను చక్కగా పాడాలి. పండితులకోసం పదములపైని ధ్యానముతో ఉచ్చరించాలి. స్త్రీలకు మధురగానము, పామరులకు బిగ్గరగానూ పాడాలి.

## సప్తస్వర వర్ణము

**పద్మపత్ర ప్రభాషడ్జః రిషభః శుకపింజరః ।**
**కనకాభస్తుగాంధారో మధ్యమః కుందసంప్రభః ।।**

షడ్జమం తామరపువ్వురంగు, రిషభం చిల్కవంటి ...ఎర్రరంగు, గాంధారం బంగరుచాయ, మధ్యమం శ్వేతం, పంచమం నలుపు, ధైవతం ఆకుపచ్చ, అన్ని రంగుల మిశ్రమం నిషాదం అని నారద సంహితకారుని అభిమతం.

**పంచమస్తుభవేత్ పీలో ధూసరః దైవతః విధుః కృష్ణవర్ణభవేత్ షడ్జః** (సం. మకరందం– భిన్నాభి ప్రాయం).

**జాత విషయం: పంచమో మధ్యమః షడ్జ ఇత్యేతే బ్రాహ్మణాః। స్మృతాః రిషభో దైవతశ్చా పీత్యేతౌక్షత్రియావుభౌ। గాంధారశ్చ నిషాదశ్చ వైశ్యావర్ణవేస్మృతాః శూద్రత్వం విద్ధిచాదర్ధేన పతితత్వాన్న సంశయః॥**

పంచమ, మధ్యమ షడ్జమాలు బ్రాహ్మణజాతి. రిషభ దైవతాలు క్షత్రియ, గంధార నిషాదాలు వైశ్య జాతికి చెందాయి. వీనిని సరిగా ఉచ్చరించనివారు పతితులవుతారు.

## సప్తస్వర ధ్వని విశేషము

**షడ్జం వదతిమయూరో గావోరంభతిచర్షిభం।**
**అజ్ఞావికేతు గాంధార, మూకేచోవదతి మధ్యమం॥**
**పుష్పసాధారణేకాలే, కోకిలా వదతి పంచమః॥**
**అశ్వస్తు దైవతెవ క్తేనిషాదం వక్తి కుంజరః॥**

నెమలి, ఆంబోతు, మేక, క్రౌంచపక్షి, కోకిల, గుర్రం, ఏనుగు అరుపులు సప్తస్వర సంజ్ఞలుగా నివ్వబడెను.

### స్వరోత్పత్తి

శరీరంలోని భిన్నస్థానాల నుండి వెడలే స్వరాల వివరణ :

**కంఠాదు త్తిష్ఠతే షడ్జః శిరసస్త్రిషభః స్మృతః**
**గాంధార స్త్యనునాసిక్య ఉరసోమధ్యమస్మృతః॥**
**ఉరసః శిరసః కంఠాదుచ్ఛితః పంచమస్వరః లలా**
**టంతుదైవతం విద్యాన్నిషాదః సర్వసంధిజం**

షడ్జమ కంఠం, రిషభం శిరసు, గాంధారం నాసిక, మధ్యమ వక్షస్థలం, వక్షోహృదయ కంఠ స్థానాలనుండి పంచమం, దైవతం లలాటం, నిషాదం సంపూర్ణ సంధి స్థానాలనుండి నుద్భవించును.

**1. షడ్జమము :**

**నాసాకంఠముర స్తాలు జిహ్వాదంతశ్చా సంస్థితాం।**
**షడ్భిః సంజాయతేయస్మాత్తస్మా షడ్జఇతిస్మృతః**

నాసిక, కంఠ, ఉర, తాలు, జిహ్వ, దంతములను షడ్ స్థానాలనుండీ షడ్జమం వచ్చును. అందుచే దానికి షడ్జమ మని పేరువచ్చినది.

**2. రిషభం :**

**వాయుః సముత్తితోనాభిః కంఠశీర్ష సమాహృతః**
**నాదస్త్రి షభద్యస్మాత్ తస్మాత్ రిషభ ఉచ్యతే॥**

వాయునాళమునుండి కంఠ శిరోభాగాల ద్వారా వ్యక్తమై వృషభ ధ్వనిని బోలును.

**3. గంధార :**

**వాయుసము ద్ధినా భౌః కంఠశీర్ష సమాహతః।**
**నాసాగ్రంధావహః పుష్పో గాంధారస్తేన హేతునా॥**

వాయువు నాభి ప్రవేశమునుండి వెడలి కంఠశీర్ష నాసికా భాగాలను స్పర్శించగా వచ్చే ధ్వని గాంధారం.

**4. మధ్యమం:**

**వాయుసముద్ధి నాభౌరురోహృని సమాహతః ।**

**నాభిప్రాప్తోమహానాదో మధ్యమత్వం సమశ్రుతే**

నాభినుండి వెడలిన వాయువు హృదయ వక్ష స్థలాలనుండి ఎప్పుడు మహానాదాన్ని ఉత్పత్తి చేయునో అప్పుడది మధ్యమ మనబడును.

**5. పంచమం :**

**వాయుసముద్ధిత నాభౌరురో హృత్కంఠ శిరోహతః**

**పంచస్థాన స్థితస్యాస్య పంచమం విధీయతే ॥**

నాభినుండి వచ్చే వాయువు, ఉర, హృదయ, కంఠశిరములను స్పర్శించగా ఉత్పత్తి అయ్యే ధ్వని పంచమం.

దైవత నిషాదాల నామాలు వాని గుణానుసారం –అభివ్యక్తం కావు.

**పంచస్థాన స్థిత త్యేన సర్వస్థానా నిధార్యతో అగ్నిగతః స్వరం**

**షడ్జ రిషభో బ్రాహ్మణోచ్యతే సోమేనగీతో గాంధారో**

**విష్ణునామధ్యమస్వరాః పంచమస్తు స్వరోగీతో నారదేవ**

**మహాత్మనా దైవతాశ్చ నిషాదశ్చ గీతో తుంబురుణాస్వరౌ ॥**

**అధిష్ఠాన దేవతలు**

షడ్జానికి అగ్ని, రిషభానికి బ్రహ్మ, గంధారానికి చంద్రుడు, మధ్యమానికి విష్ణువు, పంచమానికి నారదుడు, దైవత నిషాదాలకు తుంబురుడు దేవతలు.

**స్వరాభ్యాస నియమావళి**

గాంధర్వ వేదాభ్యాసకు లుషః కాలమున లేచి స్వరసాధన చేయాలి. జఠరాగ్ని ప్రజ్వలింపజేయాలి గాని మితిమీరి భుజింపరాదు.

**"కాక్షయాగ్నిం సదారక్ష వాదనీయా దశ సంహితం**

**జీర్ణాహారాః ప్రవృద్ధః సన్నుషసి బ్రహ్మ చింతయేత్**

(ద్వి ఖండ 8–1)

**అభ్యాస విధి**

ప్రారంభంలో మంద్ర షడ్జసాధన చేసిన పిమ్మట తక్కిన స్వరాలను చేయాలి. వ్యాకులచిత్తము, తొట్రుబాటు, హడావిడి పనికిరాదు. అందుచేత స్వరమాధుర్యం నశించును

**"మంద్రేణోపక్రయేత్పూర్వం సర్వజ్ఞ తా స్వయంవిధిః**

**సప్తమంత్రానతిక్రమ్య యథేష్ఠంవాచముత్స్యజేత్"**

**ప్రాణాన ముపరోధేన వై స్వర్యం చోపజాయతే**

**స్వరవ్యంజన మాధుర్యం లుప్యతే నాత్ర సంశయః**

దురభ్యాసకులు విద్యాగ్రహణానికే శక్తులవుతారు. కోపిష్ఠులు, అబోధకులు, సోమరిపోతులు, స్వార్థహీనులు (అనారోగ్యం గలవారు), జ్ఞాపకశక్తి లేని వారు కూడా విద్యానర్హులు. గురూపదిష్టం కాని విద్య.. కేవల పుస్తకపఠనచే లభించేది విఫలము.

**'పుస్తకం ప్రత్యాధీతం నావితం గురుసన్నిధౌ**

**రాజతేన సభామధ్యే జారగర్భా ఇవస్త్రియాః"**

గురువిద్య లేనివారు, శాస్త్రజ్ఞానరహితులు అతాయిలంటారు.

**"అంజనస్య స్వయంధృష్ట్వా వల్మీక సృతం పంచమం అవంధ్యంది వసంకుర్యా ధ్యానాధ్య యన కర్మసుయత్కి ట్టైః పాంశుశ్ల ష్ణేర్వల్మీకః క్రియతేమహాన్ నతత్రబల సామర్థ్య ముద్యోగ స్తత్ర కారణం."**

★ ★ ★

# BHARAT RATNA M.S. SUBBBULAKSHMI

## (Carnatic singer and First musician ever to be awarded Bharat Ratna)

**Cdr G. Sriramarao,** I.N(Retd)



ఈ శీర్షికలో రాబోయే సంచికలలో గానకళ పాఠకులకు ప్రముఖ సంగీత విద్వాంసులపై భారతదేశంలో వెలువడిన తపాలా బిళ్ళలు మరియు కవర్లు, ఇతర ముఖ్యమైన అంశాలను సచిత్రమాలికగా మనకు అందజేయబోతున్న Cdr G. శ్రీరామారావు (విశ్రాంత ఉద్యోగి) జాతీయ స్థాయిలో పేరొందిన స్టాంపులు, నాణేలు తదితర అమూల్యవస్తువుల సేకరణాభిలాషి.

ప్రత్యేకంగా భారతీయ సంగీతానికి సంబంధించిన కళాకారులపై వెలువడిన పై విషయాలను సేకరించి, పలు పట్టణాల్లో ప్రదర్శనలను ఏర్పాటు చేసిన ఔత్సాహికులు. భారత నావికాదళంలో కమిషన్డ్ అధికారిగా 1967 నుండి 1993 వరకూ కమెండర్ హోదాలో పనిచేసినవారు. సంగీతాభిరుచి కలిగి 1990-96 ప్రాంతాలలో కులపతి ఐ.వి.యల్. శాస్త్రి గారి మార్గదర్శకత్వంలో గురువులు శ్రీ వి.వి.వి. శంకరం వద్ద సంగీత విద్యనభ్యసించి, డిప్లమో పొందారు.

ఈ సేకరణ క్రమంలో 4000 స్టాంపులు, 200 నాణేలు, 180 కాగితపు కరెన్సీ, సంగీతానికి సంబంధించినవి సంపాదించుటయే కాకుండా ప్రపంచవ్యాప్తంగా 13 దేశాలలో సంగీతవిద్వాంసుల పేర నిర్వహించబడుచున్న 76 పోస్టాఫీసుల విలువైన సమాచారం కూడా వీరివద్ద ఉంది. విశాఖ మ్యూజిక్ అకాడమీ, విశాఖపట్నం వారి సంగీత కార్యక్రమాల్లో వీరి సేకరణ ప్రదర్శనను తిలకించిన పద్మవిభూషణ్ శ్రీమంగళంపల్లి బాలమురళీకృష్ణ నుండి ప్రసంశలు అందుకున్నారు. ప్రఖ్యాత మద్రాసు మ్యూజిక్ అకాడమీలో కూడా 2014వ సంవత్సరంలో వీరి సేకరణాంశాలు 4 రోజుల పాటు ప్రదర్శనకు ఉంచబడ్డాయి. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో వీరి సేవకు గుర్తింపు లభించింది.

గానకళ ద్వారా ఆ విశేషాలను అందిస్తున్న శ్రీ రామారావు గారికి ధన్యవాదాలు.

---

Madurai Shanmukhavadivu Subbulakshmi is a name synonymous with the world of Carnatic music. The flawless singer, whose voice almost had a divine power, is the first musician to be awarded the Bharat Ratna, in 1998, India's highest civilian honour prior to this. She was honoured with Ramon Magasaysay award, which is considered as Asia's Nobel Prize, in 1974 by which she became the first Indian to do so, with the Citation reading" Exacting purists acknowledge Srimati

M.S.Subbulakshmi as the leading exponent of classical and semi-classical songs in the Carnatic tradition of South India.



**M.S.Subbulakshmi**

She was the first Indian who performed in the United Nations General Assembly in 1966. Though she is famous as an exponent of Carnatic music, her expertise in Hindustani classical music was not short of briilliance. Subbulakshmi didn't contain herself with just music, for she forayed into the field of acting as well.




The recipient of Bharat Ratna receives from the President of India

1. A sanad( a certificate signed by the President)
2. A Pepal leaf-shaped medallion.

There is no money grant associated with the award.

Bharat Ratna recipients rank seventh in the order of precedence



**M.S.Subbulakshmi being awarded Bharat Ratna by the President Dr KR Narayanan**

Subbulakshmi was born on 16 September 1916, to Veena Player Shannmuvadiver Ammal and Subrahmaniya Iyer. Her grandmother was a violonist. At an early age she was trained in Carnatic music under the tutelage of Semmangudi Srinivasa Iyer and subsequently in Hindustani music under Pandit Narayanrao Vyas. Her mother

was a music exponent, and Subbulakshmi grew up in an environment very conducive to musical learning. Her musical interests were also shaped by regular interactions with Karaikudi Sambasiva Iyer and Ariyakudi Ramanuja Iyer, both stalwarts of music.

Subbulakshmi gave her first public performance at the age of eleven, in 1927, at the Rockfort Temple Tiruchirapalli. She moved to Chennai in 1936, She also made her film debut in Sevasadan in 1938. She gave her performance at the prestigious Madras Music Academy in 1929, when she was 13 years old. The academy known for its discriminating selection process, broke tradition, by inviting the young girl as a key performer. It was spellbinding and earned many admirers. Soon after she became one of the leading Carnatic vocalists. At the age of 17, Subbulakshmi was giving concerts on her own including Major performances at the Madras Music Academy. She travelled to London, New York, Canada, the Far East, and other places as India's cultural ambassador, her concerts at...

Edinburg International Festival of Music and Drama in 1963

Carnegie Hall, New York, the UN General Assembly on UN day in 1966.

Royal Albert Hall, London in 1982

Festival of India in Moscow in 1987

Were significant landmarks in her career. After the death of her husband in 1997, she stopped all public performances. She acted in few Tamil Films also.

Pandit Jawaharlal Nehru had to say about MS Subbulakshmi "who am I, a mere Prime Minister before a Queen, a Queen of Music", while Lata Mangeshkar(who was awarded Bharat Ratna after MS) called her Tapaswini(the Renunciate). Ustad Bade Gulam Ali Khan termed her as Suswarlakshmi(the goddess of the perfect note). The great national leader and poet Sarojini Naidu called her "Nightingale of India'. Her many famous renditions including Bhaja Govindam, Vishnu Sahasranama, Hari Tuma Haro and the Venkateswara Suprabhatam. 'Kurai Onrumillai' (composed by Sri Rajagopalachari), 'Hanuman Chalisa' prayers to Lord Hanuman were famous.

She was widely honoured, praised and awarded. Some of the popular ones include

Padma Bhushan in 1954

Sangit Natak Academy award in 1956.

Sangeetha Kalanidhi in 1968.

Ramon Magasaysay award in 1974.

Padma Vibhushan 1975. And many more awards.




**Bharat Ratnas M.S.Subbulakshmi and Lata Mangeshkar**

She was honoured as (Asthana Vidwan) a Resident Artist of Tirumala Tirupati Devasthanams. Tirupathi Urban Development Authority has installed her Bronge statue at the Poornakumbham circle in the Temple Town, in 2006.

A commemorative postage stamp of Rs.5 on her was issued on 18 December 2005, with her photo depicting singing with Tambura and her photograph depicting her beauty, and grace.




She was bestowed with enormous prize moneys with various awards, most of which she donated for charity. She has given more than 200 charity concerts and raised well over one Crore rupees(a very large amount those days). She was honoured with honorary degrees from several Universities.




**First Day Cover with her photo from film Meera and beautiful cancelation with Tambura**




**Brochure**

Mahatma Gandhi who loved to hear some famous Hymns like ‘ Vaishnava Janato, (her perfect pronunciation and flawless singing would bring tears to the eyes of any one who listens to it) and ‘Hari Tuma Haro’ sung by her, once commented that he would rather hear Subbulakshmi utter the lyrics of the song than some one else sing it.



**An epitome of beauty, grace, poise with mesmerizing voice singing at UN General assembly**

On 11 December 2004 she passed away in Chennai at the age of 88. As her memory on her Birth Centenary and Fiftieth anniversary of her singing in UN General Assembly, the UN issued a sheetlet of ten of her stamps in 2006, with a picture of her singing in UN General Assembly.






**Smt Sudha Raghunathan also a great classical singer and Padma Vibhushan Released the stamp. She also gave a concert in Memory of Smt MS Subbulakshmi thereafter.**

In commemoration of the birth centenary Noted Musician, A.R. Rahman and his troupe performed at the UN General Assembly Hall on the occasion of India's 70th Independence Day and commemoration of the birth centenary of music legend M.S.Subbulakshmi at United Nations General Assembly in 2016.




**India post, as part of 11th definitive series, issued a stamp of Rs.3 on M.S.Subbulakshmi**

The Union Government has decided in Dec 2019, to set up chair in her memory, in various universities along with, nine other remarkable women in various fields.

**Coins on M.S.Subbulakshmi**





This shows a Hundred Rupees coin and a Ten Rupees coin issued by the India Government Mint, Mumbai





The reverse side of the two coins. These were issued on the occasion of her birth Centenary

**An interesting item of philatelic interest**



Zahid Islam of Dammam, Saudi Arabia had acquired this very attractive cover from a collector in Chicago USA, who was selling part of his collection, in a club auction in 1992. It is a registered VP envelope from the Gramaphone Company limited, of Dum Dum, Calcutta with a multi - coloured label of the singer MS Subbulakshmi, dated May 6,1940.

# రాజమండ్రి విజయశంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల ప్రిన్సిపాల్ గా 'మృదంగ విద్వన్మణి' డా. మండపాక నాగలక్ష్మి నియామకం



కర్ణాటక సంగీత రంగాన, అందునా మృదంగవిభాగంలో మహిళామణులు చాలా తక్కువ. వారిలో తనదైన ముద్ర వేసుకుని మృదంగ విభాగంలో ఆకాశవాణి ఏ-గ్రేడ్ పొందిన కళాకారిణి కుమారి మండపాక నాగలక్ష్మి అటు గాత్ర సంగీతంలో యం.ఏ. మ్యూజిక్ పట్టా పొందారు. University of Jerusalem; Academy of Universal Global Peace USA వంటి సంస్థలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. 'తలమణి' అవార్డు సుర్ సింగార్ అకాడమీ – ముంబాయి నుండి, 'గాయత్రీ సంగీత విద్వన్మణి' బిరుదును గాయత్రీ మహిళా సంగీత సన్మండలి – గుంటూరు నుండి 'మృదంగమహారాణి', 'మహిళా శక్తి శిరోమణి', 'మృదంగ విద్యాప్రవీణ' వంటి బిరుదులు పలు సంస్థల నుండి పొందిన ఈమె 1992 నుండి పలు ప్రభుత్వ సంగీత కళాశాలల్లో అధ్యాపక వృత్తిలో ఉన్నారు.

దాదాపు 50 సంస్థల నుండి పలు అవార్డులను, రివార్డులను పొందిన ఈమె నేపాల్, థాయ్ లాండ్ మరియు అమెరికాలో అనేక నగరాలలో తమ వాయిద్య ప్రదర్శనలతో పురస్కారాలను అందుకొన్నారు. 1978 లో అరంగ్రేటం చేసినది మొదలు వేల కచేరీలలో, తాళవాద్యకచేరీలలో పాల్గొన్నారు. ఎన్నో దేవస్థానాలలో వారు ఆస్థాన విద్వన్మణిగా నియమితులయ్యారు. యూట్యూబ్ వంటి ప్రముఖ మాధ్యమాల ద్వారా సంగీత కార్యక్రమాలను సమర్పించారు. పలు సంగీత సభలలో వివిధ హోదాలలో సేవలనందించారు. ప్రముఖ పత్రికలలో వీరి వ్యాసాలు ప్రచురితమయ్యాయి. వారి నేతృత్వంలో సంగీత పాఠశాల మరింత మంది సంగీత విద్వాంసులను లోకానికి అందించగలదని ఆశిస్తూ **గానకళ** అభినందనలను అందజేస్తున్నది.

# సంగీత సభల కార్యకలాపములు - 'విహారి'

## ఆకట్టుకున్న 'అన్నమయ్య పదాలతో తిరుమల యాత్ర' ప్రత్యేక భక్తి సంగీత కార్యక్రమము



అన్నమయ్య వర్ధంతిని పురస్కరించుకొని అన్నమయ్య పరివారము (హైదరాబాద్); శ్రీ త్రిపుర కల్చరల్ ఆర్ట్స్ (విజయవాడ) వారి నిర్వహణలో, స్థానిక ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల, విజయవాడ వారి సౌజన్యంతో నిర్వహించిన 'అన్నమయ్య పదాలతో తిరుమలయాత్ర' అన్నమయ్య సంకీర్తనలతో కూడిన ప్రత్యేక భక్తి సంగీత కార్యక్రమము ఏప్రిల్ 15, 2023 శనివారం నాడు రాత్రి స్థానిక సంగీత కళాశాల ప్రాంగణములో ఆసాంతము కన్నుల పండువగా జరిగినది.

కార్యక్రమము ముందుగా సర్వశ్రీ కె ఎస్ గోవిందరాజన్ (ప్రిన్సిపాల్, సంగీత కళాశాల), యనమండ్ర వెంకట కృష్ణయ్య (అన్నమయ్య పరివారము), డాక్టర్ పాణ్యం దక్షిణామూర్తి (శ్రీ త్రిపుర కల్చరల్ ఆర్ట్స్), శ్రీమతి ఎన్. సి. శ్రీదేవి, శ్రీమతి కొండూరి పద్మావతి మరియు డాక్టర్ సుమన చేతుల మీదుగా జరిగిన జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభము అయినది.

'అన్నమయ్య సంకీర్తన చూడామణి' శ్రీమతి ఎన్. సి. శ్రీదేవి (తిరుపతి) మరియు శ్రీ ఎమ్. శ్రావణ్ మధుర గానములో పలికిన నవ రసాలు శ్రోతలలో మధురానుభూతిని కలిగించాయి.

ఆ నాటి సంకీర్తనా విభావరి ముందుగా కట్టెదుర వైకుంఠంతో ప్రారంభమై కొమ్మలాలా ఎంతవాడే గోవిందరాజు, పరమాత్ముడైన హరి పట్టపురాణివి నీవు, వేడుకొందామా, బ్రహ్మకడిగిన పాదము, ఎండగానీ నీడగానీ, పెరిగినాడు చూడరో పెద్ద హనుమంతుడు, గోవింద గోవింద అని కొలువరే, అదివో అల్లదివో, దేవునికి దేవికిని తెప్పలకొనేటమ్మ, కలశాపురముకాడ కందువ చేసుకొని, కొండలలో నెలకొన్న, ఈ పాదమే గదా, ఇందరికి అభయంబులిచ్చుచేయి, చూడ చూడ మాణిక్యాలు, అన్ని మంత్రములు ఇందె ఆవహించెను, షోడశకలానిధికి షోడశోపచారములు, కొసరనేల నాగుణములివి, ఏడ కేడ నీచరితలు, కేశవ నారాయణ కృష్ణ, ఉన్నతోన్నతుడు ఎవరు, అప్పని వరప్రసాది అన్నమయ్య, వేదములే నీ నివాసములట విమల నారసింహా, జగన్మోహనాకార, దాచుకో నీ

పాదాలకు, క్షీరాబ్ధి కన్యకకు ఇత్యాది సంకీర్తనలతో రసభరితముగా జరిగినది.

'దాచుకో నీ పాదాలకు' (అన్నమయ్య తన తామ్ర పత్ర కీర్తనలు శ్రీ శ్రీనివాసునికి అర్పించే ఉద్వేగ భరిత సంకీర్తన) చివరి చరణం పాడే సమయమునకు గాయని శ్రీమతి శ్రీదేవికి తన గానము ద్వారా స్వామివారిని దర్శించుకున్నానన్న అలౌకిక తన్మయత్వంలో తెరలు తెరలుగా వస్తున్న కన్నీటి భాష్పములతో తమాయించుకొన్న సంఘటన భక్తులను ఒకింత క్షణికావేశమునకు లోను చేసి వారు కూడా స్వామివారు తమ కళ్ళముందు ప్రత్యక్షము అయినట్లు పులకితులైనారు.

డాక్టర్ పాణ్యం దక్షిణామూర్తి వయోలిన్ పైన, శ్రీ ఆర్. కళ్యాణ్ కుమార్ కీబోర్డ్ పైన, శ్రీ పి. పాండురంగారావు తబలా పైన, శ్రీ పి. సురేశ్ రిథమ్స్ పైన చక్కటి వాద్య సహకారమును అందించి శ్రోతల ప్రశంసలను అందుకొన్నారు. శ్రీమతి ఎన్. సి. వాణి అద్భుతముగా చెప్పిన వ్యాఖ్యానం స్వామివారి దృశ్యములను కళ్ళకు కట్టినట్లు ఆకట్టుకున్నాయి.

ఈ భక్తి సంగీత కార్యక్రమ రూపకల్పి శ్రీమతి శ్రీదేవి ఆణిముత్యాల్లాంటి అన్నమయ్య కీర్తనల నుంచి విశిష్టమైన కీర్తనల సమాహారాన్నిగానం చేసి తిరుమలేశుని దర్శనం చేసుకునేంత భాగ్యాన్ని కలిగించారని, ఇటువంటి చారిత్రాత్మకమైన కార్యక్రమాన్ని భక్తులకు అందించిన నిర్వాహకులకు స్వామివారి కృపా కటాక్షములు ఎల్లప్పుడూ దండిగా, మెండుగా ఉండాలని శ్రోతలు ఆకాంక్షించారు.

సంకీర్తనాచార్యుడు అన్నమయ్య చేసిన తిరుమల యాత్రలో భాగముగా వారి స్ఫురణకు మధ్య మధ్యలో తలపునకు వచ్చిన స్వామివారి, అమ్మవారి మధుర సంఘటనలతో అన్నమయ్య వ్రాసిన కీర్తనలు, శ్రావ్యముగా పాడిన గాయకులు, అందచేసిన వ్యాఖ్యానము, మొదటి నుండి చివరి దాకా నవరస భరితముగా రూపొందించిన కార్యక్రమము శ్రోతలను ముగ్ధులను చేసి పలువురి ప్రశంసలను అందుకుంది. ఇటువంటి మధురమైన, మరపురాని, మరువలేని రసవత్తరమైన కార్యక్రమాన్ని శ్రీవారి భక్తులకు అందించిన నిర్వాహకులను అభినందిస్తూ ఇటువంటి భక్తి కార్యక్రమములు తరచుగా జరగాలని భక్తులు కోరుకున్నారు.

అనంతరం కార్యక్రమనిర్వాహకులు కళాకారులను సత్కరించారు.

చివరగా తిరుమల యాత్రలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీవారి ప్రసాదముగా లడ్డూలు వితరణ చేయటం కొసమెరుపు.

శ్రీ యనమండ్ర వెంకట కృష్ణయ్య (వ్యవస్థాపకులు, అన్నమయ్య పరివారము, హైదరాబాద్) గారి వందన సమర్పణముతో కార్యక్రమము దిగ్విజయముగా ముగిసినది.

# అలరించిన నాదార్చన సంగీత కార్యక్రమం






వరంగల్ ములుగు రోడ్డు లోని సద్గురు శివానందమూర్తిగురువుగారి ఆశ్రమం గురుధామంలో జరిగిన నాదార్చన సంగీత కార్యక్రమంలో భాగంగా పద కవిత పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని, అన్నమయ్య రచించిన సప్తగిరి సంకీర్తనల గోష్ఠి గానం జరిగింది,

ఈ కార్యక్రమంలో సంగీత విద్వాంసులు ప్రొఫెసర్ V. తిరుపతయ్య, మహమ్మద్ లాయక్ అహ్మద్, సిహెచ్ కృష్ణవేణి, ఉమ్మడి లక్ష్మణాచారి, సూత్రపు అభిషేక్, J. ఫణిధర్, శ్రీ మాధవాచార్య, స్వర సుధ శ్రీనివాస్, తోరణాల పద్మజ, ఓ విజయ, ఓ. విజయలక్ష్మి, సింగారపు భాస్కర్, సిహెచ్ వెంకట కృష్ణమాచార్య, గడ్డం శంకర్ మరియు సంగీత విద్యార్థులు పాల్గొని అన్నమయ్య పాటకు పట్టాభిషేకం చేశారు.



సత్కళావాహిని, కాకినాడ లో సత్కరింపబడిన పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. సంకురాత్రి చంద్రశేఖర్.





సంగీత గురువులు విద్యార్థులు సంకీర్తనలు ఆలపించి ప్రేక్షకులను ఎంతగానో అలరింప చేశారు.

ఈ కార్యక్రమాన్ని గురువుగారి శిష్యులు వెలిశెట్టి సుబ్రహ్మణ్యం నిర్వహించగా ఇంత చక్కటి కార్యక్రమానికి వయోలిన్ పై శ్రీ మహావాది వాసు విశ్వనాథశాస్త్రి, మృదంగంపై, శ్రీ బి.జనార్ధన్, శ్రీ కీర్తిలక్ష్మణ్ చక్కని సంగీత సహకారం అందించారు.

వరంగల్ లో ఇంత చక్కగా ఈ కార్యక్రమం జరగడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేశారు,

గానకళ ప్రత్యేక విలేఖరి



శ్రీ ఉమ్మడి లక్ష్మణాచార్యుల వారి ఆధ్వర్యంలో సంగీతంలో టి.టి.సి. 40 రోజుల కోర్స్ దిగ్విజయంగా ముగించుకున్న సందర్భముగా శిక్షణ పొందిన అభ్యర్థుల సంగీత కచేరి ఆహుతులను ఎంతగానో అలరించింది. దీనికి ముఖ్య అతిథులుగా సర్వశ్రీ బోయినపల్లి వినోద్ కుమార్ మరియు కరీంనగర్ డి.ఈ.ఓ జనార్దన్ రావు పాల్గొని ఉమ్మడి లక్ష్మణాచార్యుల వారిని అభినందించి సత్కరించారు.

ఈ సంగీత కార్యక్రమానికి వయోలిన్ పై శ్రీ చిన్నికృష్ణ మృదంగంపై ముత్యాల సాయిచరణ్ చక్కని సంగీత సహకారం అందించారు.

# విశాఖ మ్యూజిక్ అకాడమీ, విశాఖపట్నం




వైశాఖశుద్ధ పంచమి, జగద్గురు శంకరాచార్య జయంతి సందర్భంగా విశాఖ మ్యూజిక్ అకాడమీ, స్థానిక కళాభారతి(ఎ.సి.) ఆడిటోరియంలో, తే.30.04.23 ఆదివారంసాయంత్రం, ఆ అవతార పురుషుని స్మరణంలో భక్తిరస ప్రధానమైన కార్యక్రమానికి రూపకల్పన చేసింది.

సంగీతవేదికలపై అర్ధశతాబ్దికి పైగా అనుభవం, శాస్త్రీయసంగీత బోధనలో మూడు దశాబ్దాల అనుభవం కలిగిన డా. మండపాక శారదగారు, 28మంది గాయకగాయనీమణులు, వాద్య నిపుణులు సభ్యులుగా గల బృందంతో సుమారు మూడు గంటలపాటు ప్రేక్షకులను తన్మయత్వంలో పడేశారంటే అతిశయోక్తి కాదు. శారదగారు తన అనుభవాన్నంతటినీ రంగరించి మూడునెలల నిరంతర సాధన బృందంచేత చేయించి, ప్రతిచిన్న విషయంపై కూడా తగిన శ్రద్ధ వహించడం, అనుభవజ్ఞుల సహకారం పుష్కలంగా లభించడం ఈ కార్యక్రమానికి తగినరీతిలో విజయాన్ని చేకూర్చాయి.

శంకరాచార్యవర్యుల రచనలకు తనదైన రీతిలో వివిధ రాగాలలో సంగీతమందించి, సందర్భోచితంగా వాటిని ఒకదాని తరువాత ఒకటిగా సుమారు పదిహేను అంశాలను అదేసంఖ్యగల గాత్రసంగీత కళాకారులద్వారా వినిపించే మంచి ప్రయత్నం చేశారు. తాను ఎన్నుకున్న స్తోత్రాలలో, గణేశ పంచరత్నం, శ్రీకృష్ణతాండవ స్తోత్రం, అర్ధనారీశ్వర స్తోత్రం, గంగానదీ పుష్కరాల సందర్భంగా గంగాస్తోత్రం, శ్రీ సుబ్రహ్మణ్య కరావలంబ స్తోత్రం, పాండురంగాష్టకం, దశావతార స్తోత్రం, తోటకాష్టకం, నిర్వాణషట్కం వంటి రచనలుండడం విశేషం. అంతేకాకుండా, “శ్రీ శంకరాచార్యవర్యం”, “శంకరగురువరం”, “భజరే లోకగురుం”, వంటి యితరరచనలను కూడా శ్రావ్యంగా వినిపించారు గానకళాకారులు. ఈ స్తోత్రాలకు ఆమె ఎన్నుకున్న రాగాలుకూడా, హిందోళ, ఆభేరి, మోహన, కానడ, రేవతి, మధ్యమావతి, చక్రవాకం, యమన్, పీలు, భాగేశ్వరి వంటి మాధుర్యభరితమైనవే కావడంవలన శ్రోతలు గుర్తిస్తూ ఆనందించ గలిగారు.

ముఖ్యంగా మెచ్చుకోవలసిన విషయం మరొకటుంది. దృశ్యమాధ్యమాల ధర్మమా అని తెలుగు పదాలనే అపభ్రంశం చేస్తూ సరిగా పలకలేనివారిని మనంచూస్తున్న ఈ రోజులలో, సంస్కృతపదాలునిండిన శంకరుని స్తోత్రములన్నిటినీ, పాడినవారందరూ, ఒక్క అపశబ్దం రాకుండా గానంచేసినందుకు వారిని

ఎంత అభినందించినా తక్కువే.

సంగీతపరంగా శారదగారి ప్రయత్నానికి సాహిత్యపరమైన చేయూతనిచ్చి కార్యక్రమాన్ని భక్తిరసవత్తరం చేసిన ఘనత ఆనాటి వ్యాఖ్యాత, అకాడమీ ఉపాధ్యక్షులూ అయిన డా.పేరాలవారిదే. “అజ్ఞానులు, అర్ధజ్ఞానులు, జ్ఞానులు” అంటూ జ్ఞానులను మూడువిభాలుగా విభజిస్తూ ఆరంభించిన బాలమురళీకృష్ణ గారి వ్యాఖ్యానం, శ్రోతలు శంకరాచార్య రచనలలో భక్తితత్వం తెలుసుకోడానికి సహాయకారి అయింది.

నాటి కార్యక్రమారంభంలో డా. మండపాక శారదగారిని, కార్యవర్గసభ్యురాలు శ్రీమతి సునీత పరిచయం చేయగా, సంగీత కళానిధి స్వర్గీయ నేదునూరివారి కుమార్తె శ్రీమతి పద్మశ్రీవల్లి, కార్యవర్గ సభ్యులు డా. శ్రీమతి వేదుల సూర్యకాంతంగారు, ఆనాటి కార్యక్రమ సహప్రాయోజకులు శ్రీ యెఱ్ఱమిల్లి అనంతం సోదరులు యెఱ్ఱమిల్లి లక్ష్మీనారాయణరావు గారు, వేదికపైన 28 మంది కళాకారులనూ ఫలప్రదానంతో సత్కరించారు.

కళాకారుల ప్రదర్శనానంతరం, విజయనగర మహారాజ ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ గా బాధ్యత స్వీకరించిన మృదంగ విద్వాంసురాలు డా. మండపాక నాగలక్ష్మి గారిని, అకాడమీ కార్యదర్శి శ్రీ యమ్మెస్ శ్రీనివాస్ దుశ్శాలువ పుష్పగుచ్ఛాలతో సత్కరించి అకాడమీ అభిమానాన్ని తెలియజేశారు.

శ్రోతలకు ఆనాటి కార్యక్రమం వైవిధ్యభరితమై ఆనందాన్ని కలుగజేసింది.

- వియెస్సెన్మూర్తి

## విశాఖ మ్యూజిక్ అకాడమీ, విశాఖపట్నం




స్థానిక కళాభారతి(ఎ.సి.) ఆడిటోరియంలో, విశాఖ మ్యూజిక్ అకాడమీ మరియు నాదసుధా తరంగిణిల సంయుక్త అధ్వర్యవంలో, “అన్నమాచార్య జయంతి” కార్యక్రమం, తే 6.5.23న శనివారంనాడు ఘనంగా జరిగింది. జ్యోతిప్రకాశన కార్యక్రమంలో గానవిదుషి శ్రీమతి అల్లాడ లక్ష్మీ సూర్యతేజ, స్వర్గీయ నేదునూరివారి కుమార్తె శ్రీమతి పద్మశ్రీవల్లి, ఆమె భర్త శ్రీ వి.యస్.యన్.మూర్తి, అకాడమీ కార్యదర్శి శ్రీ యమ్మెస్ శ్రీనివాస్, కోశాధికారి శ్రీ వీరఘంట చంద్రశేఖర్ పాల్గొన్నారు. తరువాత జరిగిన శ్రీమతి లక్ష్మీ సూర్యతేజ గాత్రసంగీత సభకు శ్రీ యస్. పార్థివ వాయులీనంపై, శ్రీ యస్. సుబ్రహ్మణ్యం మృదంగంపై సహకరించగా, శ్రుతి శ్రీమతి కె.రమ అందించారు.

కచ్చేరీలో కీర్తనల ఎంపిక రాగాల ఎంపిక చాలా బాగుంది. శ్రీమతి లక్ష్మీ సూర్యతేజ హంసధ్వని రాగంలో బాగా ప్రాచుర్యంలోనున్న “వందేహం జగద్వల్లభం” తో ప్రారంభించారు.

పిమ్మట కన్నడగౌళ రాగంలో "కరుణానిధిం", సారంగనాట రాగంలో "పంచేంద్రియముల", బృందావనిరాగంలో "జ్ఞాన యజ్ఞమీగతి", షణ్ముఖప్రియ రాగంలో "పలువిచారములేల", బౌళిరాగంలో "బ్రహ్మమొక్కటే", కాంభోజి రాగంలో "కొలిచినవారికి కొంగుపైడి యితడు", కాపీ రాగంలో "వాసివంతు విడచిన", యమన్ కల్యాణి రాగంలో "భావయామి గోపాలబాలం" వినిపించిన అనంతరం నవరోజురాగంలో "జో అచ్యుతానంద" మంగళంతో సభ సుసంపన్నమయింది. శ్రీమతి లక్ష్మీసూర్యతేజ స్వయంగా స్వరరచన కూర్చిన అంశాలు, "పంచేంద్రియముల, కొలచినవారికి కొంగుపైడి, వాసివంతు" అంశాలు ఆమె పాండిత్యానికి ప్రతీకలై నిలిచాయి. ప్రతీ అంశానికీ ముందు సంకీర్తన యే రాగంలో నున్నదో తెలియజేయడంఒకచక్కనిఅలవాటు.పైగాశ్రోతలకు బాగా పరిచయమున్న సంకీర్తనలో లేదా బాగా పరిచయమున్న రాగాలలో కొన్ని అరుదైన రచనలను వినిపించడం కూడా ఒక చక్కని ప్రణాళిక. శ్రీమతి లక్ష్మీ సూర్యతేజ ఈ అంశాలు పాటించడం బహుళ ప్రశంసలను అందుకుంది. శ్రీ సరస్వతుల పార్థివ వాయులీనం, శ్రీ సుసరాపు సుబ్రహ్మణ్యం మృదంగ సహకారాలు కచ్చేరీకి మరింత వన్నె తెచ్చాయి. డా. పేరాల వందన సమర్పణతో సభ సంపూర్ణమయింది.

"ప్రత్యేక విలేఖరి"

# నాదార్చన



11.6.2023ఆదివారం వరంగల్లు గురుధామంలో(పూజ్య శ్రీ శివానందమూర్తి మహోదయుల ఆశ్రమం)కరుగుండ్ల శ్రావణి; పోపూరి రేవాంశ్; జొన్నలగడ్డ విశాల్ (గురు శ్రీ శేషం రమణ గారి శిష్యులు)చక్కని వేణుగానత్రయ కచేరీ వినిపించారు.

వైలన్ పై లొల్ల అభిరామ్(శ్రీ అశోక్ గురజాల శిష్యుడు);మృదంగంపై కొమాండూరి అచ్యుతానంద్ (శ్రీ పలివెల విద్యాసాగర్ శిష్యులు) అనుగుణమైన సహకారంతో కార్యక్రమం రక్తి కట్టి అలరించింది.

ఈ కార్యక్రమాన్ని రేమాండ్స్ షాపు అధినేత శ్రీ వెలిశెట్టి సుబ్రహ్మణ్యం సమర్పించారు.

# "స్వరఝురి" [విజయవాడ] సంస్థ 35 వ వార్షికోత్సవాలు

"స్వరఝురి" (విజయవాడ) సంస్థ 35 వ వార్షికోత్సవాలు స్థానిక శ్రీ శివరామకృష్ణ క్షేత్ర శ్రవణ సదనంలో 31-3-2023 న, వైభవంగా ప్రారంభం అయ్యాయి. పద్మశ్రీ అన్నవరపు రామస్వామి, శ్రీ ధూళిపాళ అమరేశ్వర శర్మ గారలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. శ్రీ టి.ఎస్.రామచంద్రరావు అధ్యక్షత వహించారు. శ్రీ మల్లాది శివానంద యశస్వి గానం ఆద్యంతం సుమధురంగా సాగింది. కుమారి అంబటిపూడి కామాక్షి, శ్రీ కె.ఆదినారాయణ శర్మ, శ్రీ ఎం.హరిబాబు గార్లు చక్కని సహకారం అందించి, కచేరీని రక్తిగా నడిపించారు.


మూడుతరాల సంగీతానికి వారసులు వారు.. కుమారి కొమ్మాజోశ్యుల అలేఖగానం, ఆమె తండ్రి శ్రీ కొమ్మాజోశ్యుల సద్గురుచరణ్ మృదంగం, ఆయన తల్లి శ్రీమతి కొమ్మాజోశ్యుల ఉదయలక్ష్మి వీణ.. ఈ ముగ్గురు 'స్వరఝురి' 35వ వార్షికోత్సవాల సందర్భంగా 1-4-2023 న,విజయవాడ రామకోటిలో తమ ప్రదర్శనతో శ్రోతల మనసులు దోచారు. రెండున్నర గంటలపాటు కొనసాగిన అలేఖ గానంలో భైరవి రాగంలో "బాలగోపాల పాలయాశుమాం" (ముత్తుస్వామి దీక్షితుల కృతి) ప్రధానాంశమై అలరించింది.శ్రీ జొన్నవిత్తుల ప్రభాకర శాస్త్రి ముఖ్య అతిథిగా విచ్చేసి, కళాకారులను సంస్థ పక్షాన సత్కరించారు.

"స్వరఝురి" (విజయవాడ) 35 వ వార్షికోత్సవాలలో చివరి రోజు (2-4-2023) సంగీత మేరు శిఖరం శ్రీ ద్వారం దుర్గాప్రసాదరావు (విజయనగరం) గారికి ఘనసత్కారం, 'శ్రీమతి చింతలపాటి రాజ్యలక్ష్మి పురస్కార ప్రదానం' జరిగింది. పద్మశ్రీ దండమూడి సుమతీ రామమోహనరావు గారిచే "లయప్రవీణ" బిరుదాన్ని దుర్గాప్రసాదరావు గారు అందుకున్నారు. శ్రీ చింతలపాటి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథి గా విచ్చేశారు. అనంతరం ద్వారంవారి సప్త తంత్రీ వయోలా కచేరీ అద్భుతంగా జరిగింది. కచేరీకి శ్రీ బి.వి.ఎస్.ప్రసాద్, శ్రీ ఎస్.హనుమంతరావు గార్లు చక్కగా సహకారం అందించారు.











# గాయత్రి మహిళా సంగీత సన్మండలి, గుంటూరు




19-05-2023 శుక్రవారం గాయత్రి సంగీత సన్మండలి ఆధ్వర్యంలో బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సంగీత జగద్గురు శ్రీ త్యాగబ్రహ్మ, శ్రీ శ్యామశాస్త్రి, అన్నమయ్య జయంతి మహోత్సవము శ్రీమతి టి. ఆదిత్యవాణి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. ముఖ్య అతిథి గా వై.వి.యస్.జి. బి. పార్థసారథి ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి గుంటూరు, ఆత్మీయ అతిథిగా యస్.వి.యస్. లక్ష్మీ నారాయణ కార్యదర్శి సాహితీ సమాఖ్య పాల్గొన్నారు.

విదుషి స్వాతి శ్రీకృష్ణ, చెన్నైవారి కచేరి జరిగింది. శహన వర్ణంతో ప్రారంభించి, దీక్షితార్ రచించిన హంసధ్వని రాగంలో వాతాపి, శుద్ధ ధన్యాసి రాగంలో నగధర నందగోపాల, శ్యామశాస్త్రి గారి సావేరి రాగంలో శంకరి శంకురు, వసంత భైరవిలో నీదయరాదా, రవిచంద్రిక లో నిరవధి సుఖదా మొ. కృతులు ఎంతో మధురంగా పాడారు. వయోలిన్ పై శ్రీ హేమాద్రి చంద్రకాంత్, మృదంగంపై శ్రీ బి. సురేష్ బాబు, ఘటంపై శ్రీ ఎమ్. హరిబాబు చక్కని వాయిద్య సహకారం అందించారు.

కార్యక్రమాన్ని తూబాటి వెంకటాచలం, కీ.శే. కేకుమాను సుబ్బారావు కుటుంబ సభ్యులు సమర్పించారు. కార్యక్రమాన్ని యమ్.వై. శేషురాణి, మంగ, పాటిబండ లలిత నిర్వహించారు.

**- శ్రీమతి మాధవ పెద్ది మీనాక్షి**

## గాయత్రి మహిళ సంగీత సన్మండలి – గుంటూరు




10-06-2023 న గాయత్రి సంగీత సన్మండలి గుంటూరు వారు స్థానిక బృందావన గార్డెన్స్ వేంకటేశ్వర స్వామి దేవస్థానం అన్నమయ్య కళా వేదిక మీద డా. యం. సుమిత్ర డా. యం. శ్రీధర్ గార్లు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్య అతిథి గా కె.వి.యస్. దుర్గా ప్రసాద్ హిందూకాలేజి గుంటూరు పాల్గొన్నారు. రాజమండ్రికి చెందిన శ్రీ అయ్యగారి సత్యప్రసాద్ గారి శాస్త్రీయ సంగీత కీబోర్డు కచేరి జరిగింది. మొదటగా వలచి వర్ణం నవరాగ మాలికతో

ప్రారంభించి చిత్తరంజని రాగంలో నాదా తను మనిశం, త్యాగరాజ పంచరత్న కీర్తన ఎందరో మహానుభావులు, ఖమాస్ లో బ్రోచే వారెవరు, స్వీయ రచన మలయమారుతంలో మీనాక్షి కీబోర్డు మీద చాలా చక్కగా వాయించారు. సంగీత రసజ్ఞులు అభిమానం అందుకున్నారు.

కీబోర్డు కచేరీకి సహకారంగా వీణపై శ్రీమతి అయ్యగారి రాజ్యలక్ష్మి, మృదంగంపై శ్రీ కె. యోగీష్ ఘటంపై బుద్ధవరపు మారుతి ప్రసాద్ చక్కగా సహకారం అందించారు. కార్యక్రమాన్ని డా. సుమిత్ర, డా. శ్రీధర్, డా. కనుమూరి శ్రీనివాసరావు డా. మనోహరరావు సమర్పించారు.

కార్యక్రమాన్ని ప్రధాన కార్యదర్శి యం.వై. శేషురాణి, ఉపాధ్యక్షులు డా. రాజరాజేశ్వరి, పాటిబండ లలిత, మీనాక్షి, కార్యదర్శి మంగ పర్య వేక్షించారు.

**- మాధవపెద్ది మీనాక్షి**

# శ్రీ సద్గురు సంగీత విద్వత్ గానసభ, హనుమకొండ




26 వ నెలవారీ సంగీత కార్యక్రమము తేది. 4-6-2023 నాడు ఆక్స్ ఫర్డ్ హైస్కూల్, హనుమకొండలో వైభవముగా జరిగినది. కార్యక్రమములో భాగంగా ప్రముఖ సంగీత విద్వాంసులు శ్రీ వాసా గోపీనాధ్ రావు (విశ్రాంత సంగీత కళాశాల అధ్యాపకులు, హైదరాబాద్) గారి కర్ణాటక శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి వీనుల విందుగా జరిగినది. వీరు మొదటగా దర్బారు రాగ వర్ణముతో ప్రారంభించి హంసధ్వని రాగము లో వాతాపి గణపతింభజే ఆలపించారు. తరువాత చిత్తరంజని రాగములో నాదతనుమనిశం శంకరం, జగన్మోహిని రాగములోని శోభిల్లుసప్తస్వర, శ్రీరాగములోని ఎందరో మహానుభావులు, హిందోళ రాగములోని సామజవరగమన కీర్తనను రాగాలాపన, స్వరకల్పనలతో విశేషముగా ఆలపించారు. చివరగా తందనానఅహి, అన్నమాచార్య కీర్తనతో ముగించారు.

శ్రీ టి.వి.హేమంత్ కుమార్ వయోలిన్ పై, శ్రీ ఏడిద భీమశంకర్ మృదంగంపై సహకరించారు. అనంతరము టి.టి.సి. సంగీత విద్యార్థులు మరియు స్థానిక కళాకారులు చక్కగా కీర్తనలను ఆలపించారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమములో శ్రీ వాసా గోపినాధ్ రావు ఆక్స్ ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ పి. వెంకటరమణ, ప్రొఫెసర్ తిరుపతయ్య, కీబోర్డు విద్వాంసులు వేదాంతం జగన్నాధాచార్యులు, కనకమహాలక్ష్మి, సంగీత, మాధవి, లలిత, వేణు గోపాల్ సంగీత విద్యార్థులు పాల్గొన్నారు.

# హరిహర క్షేత్రంలో అన్నమయ్య జయంతి






10జూన్ 2023 న హైదరాబాద్ సైనిక పురిలో భక్తిశ్రద్ధలతో సమ్మోహన సంగీతపాఠశాల, ఆంధ్ర మహిళాసభ సంగీత విభాగం మరియు స్వర వాహిని సంగీతాలయం సంయుక్త నిర్వహణలో అన్నమయ్య 615వ జయన్తి జరిగింది.

సంగీత భారతి సంగీత పాఠశాల న్యూజిలాండ్ నిర్వాహకులు శ్రీమతి డా.పద్మ మల్లెల ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. మొదటగా మూడు సంస్థల విద్యార్థులు అన్నమయ్య సంకీర్తనలు గానం చేయగా ఆంధ్ర మహిళాసభ స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ చైర్ పర్సన్ శ్రీమతి డా.యర్రమిల్లి రమాప్రభ గారి సారధ్యంలో అందరూ కలసి సప్తగిరి సంకీర్తనల బృందగానం చేశారు.

అన్నమయ్య రచనా విశేషాలను విశ్లేషిస్తూ రమాప్రభగారి వివరణ అలరించింది. జంట నగరాలలోని విద్వాంసులు పలువురు ఇందు పాల్గొనడం స్ఫూర్తి దాయకమై నిలిచింది. సంగీత విద్యార్థులు చక్కని లబ్ధిపొందారు.



# Pedagogical Aspects of Manodharma Sangitam in Karnatic Classical Music




కర్ణాటక సంగీత బోధనా విధానంలో మనోధర్మసంగీత ప్రాముఖ్యతను వివరించే ప్రయత్నంగా సాగిన పరిశోధక వ్రతం ఇది. కె. కనకదుర్గ గారు విశేష కృషి చేసి తీవ్ర పరిశోధన చేసి పలు గ్రంథశోధన చేసి – నాటినేటి విద్వాంసుల నుండి పంచుకొన్న అనుభవాన్ని కలబోసి సమర్పించిన థీసిస్ పుస్తకరూపంలో సంగీత విద్యార్థులకు ఉపయుక్తంగా వుండాలనే వుద్దేశ్యంతో ప్రచురించారు.

రాగాలాపన, స్వరప్రస్తారం, నెరవు, తానం అంశాలపై పరిశోధన పత్రం విలువైన సమాచారాన్ని అందిస్తున్నది.

గురుముఖతః ఎంత నేర్చినా మనోధర్మంపై అవగాహన ఏర్పడి – రాగ స్వరూప మెఱిగి గాయకుడు తనదైన ముద్ర వేసుకొనడంలో ''మనోధర్మం'' యొక్క ప్రాముఖ్యత అందరకూ తెలిసినదే! అలాగే ''పల్లవి'' ప్రదర్శనం కూడా!

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫైనార్ట్స్ విభాగాధిపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ విదుషి డా. బి. రాధా సారంగపాణి నేతృత్వంలో సాగిన పరిశోధన బహుళార్థకమైన అంశాలనెన్నిటినో చర్చించింది.

హైదరాబాద్ సోదరీమణులలో ఒకరైన బి. లలిత గారి శిష్యురాలు డా. కె. కనకదుర్గ, ఎమ్.ఎస్.సి. (ఫిజిక్స్) చదివి ఇటు కర్ణాటక సంగీతంలో ఎమ్.ఏ. అత్యున్నతస్థాయిలో ఉత్తీర్ణురాలై ఆసక్తికొద్ది గురు ప్రోత్సాహంతో ఈ పరిశోధన చేపట్టారు. గురువులకే అంకితం చేశారు కూడా! Blue Rose, Amzon, Flipkart ద్వారా ఈ పుస్తకం పొందవచ్చు.

# త్యాగరాజ విరచిత ఖరహరప్రియ రాగ రచనలలోని సంవాదులు - ఒక పరిశీలన




ప్రముఖ గాయకులు, పవనాత్మజ మ్యూజిక్ అకాడమీ సంస్థాపకులు శ్రీ చర్ల వెంకట గోపాల కృష్ణమూర్తి – పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సంగీత శాఖాధిపతిగా పనిచేసిన విదుషి శ్రీమతి డా. యస్. ఉమాదేవిగారు పర్యవేక్షణలో ఈ ఎమ్.ఫిల్ వెలుగు చూసింది 2014 లో. దానిని 2023న పుస్తక రూపంలో అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చారు శ్రీ గోపాలకృష్ణమూర్తి.

సంగీత సంప్రదాయ కుటుంబీకులైన కీ.శే. మధునాపంతుల అచ్యుతరామయ్యగారు వీరి మాతామహులు. వీరి తల్లిగారు కూడా విదుషీ మణులే. ఈ నేపథ్యంలో మేనమామ కుమారులు అచ్యుతరామయ్యగారు, సోదరులు శివప్రసాద్ గార్ల ప్రోద్బలంతో విద్వాన్ వాసా గోపీనాథరావు గారి శిష్యరికంలో శ్రీత్యాగరాజ సంగీత నృత్యకళాశాల, రాంకోటి, హైదరాబాద్లో సర్టిఫికేట్, డిప్లమోలు పూర్తిచేశారు. తరువాత ఎం.ఏ. మ్యూజిక్ పూర్తి చేసి ఈ ఎం.ఫిల్ అందించారు. వారు మరిన్ని విజయాలను అందుకోవాలని ఆశిస్తూ గానకళ అభినందిస్తున్నది. ఈ గ్రంథం వలయువారు **9849811560** నెంబరకు సంప్రదించి ప్రయోజనం పొందగలరు.




# కర్ణాటిక్ మ్యూజిక్ నోట్ బుక్




కర్ణాటక సంగీత విభాగమైన, మరే సంగీతమైన నొటేషన్ ప్రక్రియకున్న ప్రాధాన్యం తెలిసిందే. విద్యార్థికి ఈ ప్రక్రియలో సాధికారత సిద్ధించినప్పుడే మరింత ప్రదర్శనాయోగ్యుడవుతాడు. శాస్త్రజ్ఞుడవుతాడు.

రాగలక్షణం – విస్తృతి, తదితర అంశాలపై అవగాహన విద్యార్థికి సాధికారిత కల్గిస్తుంది. ఈ ప్రక్రియలో ఆధునిక టెక్నాలజీ వ్యవస్థ తోడవుతే మరింతగా ఆసక్తి పెంచుకొని రాణించేందుకు అవకాశం కల్గుతుంది.




ఈ విషయకంగా విద్వాన్ ఫ్లూట్ ఫణి (ఓ.డి. ఫణి కుమార్ గారు, పద్మశ్రీ అన్నవరపు రామస్వామి గారి శిష్యులు) సాంకేతికతనుపయోగించి వినియోగంలోకి తెచ్చినదే ఈ కర్ణాటిక్ మ్యూజిక్ నోట్ బుక్. ఇతర వివరాలకు cmnbg484@gmail.com ద్వారా సంప్రదించవచ్చు.

## డోలువాయిద్యవిద్వాంసులు వెంటూరివెంకట రామారావుగారికి సువర్ణహస్తాకంకణ ప్రదానం

కాకినాడ నివాసి ఆకాశవాణి ఏగ్రేడ్ డోలు వాయిద్యకళాకారులు విద్వాన్ శ్రీవెంటూరి వెంకట రామారావుకు శిష్య ప్రశిష్యబృందం 25-04-2023 న కాకినాడ సూర్యకళామందిరంలో ఘనసన్మానంచేసి స్వర్ణకంకణంతో పాటు 'లయవిద్యాప్రవీణ' బిరుదు ప్రదానం సరస్వతీ గాన సభ కాకినాడ అధ్యక్షులు, రొటేరియన్ శ్రీ కె.వి.యస్. ఆంజనేయమూర్తిగారి చేతుల మీదుగా జరిగింది. ఈసభకు విదుషి శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి అధ్యక్షత వహించగా, గానకళ సంపాదకులు మునుగంటి వెంకట్రావు ముఖ్య అతిథులను వేదిక మీదకు ఆహ్వానించి సభానిర్వహణ చేశారు. శ్రీ వి.యస్.ఆర్. యస్. సోమయాజులు సన్మాన పత్ర రచనచేసి సమర్పించారు. సర్వశ్రీ కొమ్మిరెడ్డి శ్రీరామ నరసింగరావు, లక్కరాజు సత్యనారాయణ, వక్కలంక రామకృష్ణ, పి. కనకరాజు తదితర పురప్రముఖులు ఇందులో పాల్గొన్నారు.

అనపురం యర్రయ్య – శ్రీమంగళ విక్రమ్ – శాక్సోఫోన్ కచేరీ ప్రతిభావంతంగా సాగింది. మానేపల్లి పురుషోత్తం, రామవరపు సుధాకర్ గారలు డోలుపై సహకరించారు. రాత్రి 9 గంటలకు నెమ్మరా సోదరులు డా. యస్.ఆర్. కృష్ణన్ – యస్.ఆర్ ఆనంద్ – కేరళ వారి నాదస్వర వాద్యకచేరీ తెల్లవారి 4 గంటలవరకు సాగింది. దారాపురం వి.ఎమ్. గణేష్ – కందుకూరి కె.యం. మనోహర్ ప్రత్యేక డోలు సహకారం అలరించింది. విశేష సంఖ్యలో నాయీ బ్రాహ్మణ కళాకారులు విచ్చేసారు. ముందుగా సన్మాన గ్రహీత శ్రీరామారావు – శ్రీమతి మంగాదేవి దంపతులను ఊరేగింపుగా సభాస్థలికి తీసుకువచ్చారు. కాకినాడలోని నాదస్వర విద్వాంసులు అందరూ ఇందులో పాల్గొన్నారు.

# శ్రీ చంద్రశేఖరేంద్ర సంగీత ఎడ్యుకేషనల్ సొసైటీ, సికిందరాబాద్.

ఆధ్వర్యంలో 24వ వార్షిక సంగీత ఉత్సవాలు, త్యాగరాజ జయన్తి, కంచి పరమాచార్య జయంతి, భద్రాచల రామదాసు 390వ జయంతి ని పురస్కరించుకొని సర్వసుఖి కాలనీ, శ్రీ సీతారామ మందిరం, వెస్ట్ మారేడుపల్లి, సికింద్రాబాద్ లో 1.6.2023 నుండి 5.6.2023 వరకు జరిగిన కార్యక్రమ దృశ్యమైన మాలిక.





















# దాససాహిత్యంపై హైదరాబాదులో ప్రత్యేక కార్యక్రమం

దుర్గాబాయ్ దేశముఖ్ మహిళాసభ (ఆంధ్ర మహిళాసభ) కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అండ్ మీడియా ఎడ్యుకేషన్, దాససాహిత్య ప్రాజెక్ట్, తిరుపతి మరియు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఫర్ ఉమన్స్ వారి సంయుక్త నిర్వహణలో దాససాహిత్యం పై చాలా అద్భుతముగా మొదటి రోజు దాససాహిత్య విశిష్టతను పలువురు ప్రముఖులు వివరించారు.

దాససాహిత్య ప్రాజెక్ట్ తిరుమల తిరుపతి దేవస్థానములవిశేషాధికారిపి.ఆర్.ఆనందతీర్థుల వారి ప్రసంగము సర్వ జనామోదమై మానవాధి భౌతిక, ఆది దైవిక ఆధ్యాత్మిక ఉన్నతికి మార్గము ఏర్పరచినది. ప్రతివారి మనస్సులు తేజోవంతమై, దైవీభావనతో నిండినది.

డా.సుద్దాలఅశేక్‌తేజా స్త్రీఔన్నత్యపుటంచుల మెరుపులు చక్కగా వివరిస్తూ దాససాహిత్య వ్యాప్తిలో స్త్రీపాత్రను సంస్కార బీజారోహణలో స్త్రీ వైశిష్ట్యాన్ని ఎంతో గొప్పగా వివరించారు.

శ్రీ చక్రపాణి ఐ.ఎ.ఎస్. వేదాంత దాస సాహిత్యాన్ని విద్యారంగములో ప్రవేశపెట్టాలని సూచించారు. తద్వారా విద్యార్థులలో నైతిక ఆధ్యాత్మికతేజస్సుతో పాటు ధారణాశక్తి కూడా ఏర్పడుతుందని సూచించారు.

శ్రీమతి రమ్య ప్రవీణ దాససాహిత్య కీర్తనలు నేర్పడానికి ప్రాతిపదికగా సంగీత సాహిత్యముల పరిణామక్రమం వివరిస్తూ పవర్‌పాయింటే ప్రజంటేషన్ చేయడంలో ఎంతో ఉత్సాహ భరితంగా క్రార్యక్రమం పారంభించడం జరిగింది.

రమ్యప్రవీణగారు దేవర నామములను ఎంతో చక్కగా వివరిస్తూ నేర్పించారు. చివరగా డా.వై.రమాప్రభగారి కృషి, శ్రీమతి జ్ఞానాంబాల్ గారి ప్రత్యేక శ్రద్ధ ఈ కార్యక్రమంలో స్పష్టంగా కన్పించాయి. సెక్రటరీ శ్రీమతి భవాని, ప్రిన్సిపల్ శ్రీమతి ముదిగొండ ఉషాజ్యోతిర్మణి సహకారంతో కుమారి తులజ మరియు శ్రీమతి శ్రీవాణి కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించారు.

తెలంగాణాలో సంగీతకళాశాలలో మెట్టమెదటిగా తిరుమల తిరుపతి దేవస్థానం దాససాహిత్య ప్రాజెక్టు వారు దాససంకీర్తనలపై రెండు రోజుల ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం ఎంతైనా ఆనందదాయకమని దుర్గాబాయి దేశముఖ్ మహిళాసభ ప్రెసిడెంట్ శ్రీమతి ఉషారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డా.జి.ఎల్.కె. దుర్గ హర్షం వ్యక్తం చేసారు.

# హైదరాబాదులో జరిగిన దాససాహిత్య కార్యక్రమ దృశ్యమాలిక




















త్యాగరాజ స్వామి జయంతిని పురస్కరించుకుని విద్వాన్ టి పద్మావతిని అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది.



సుప్రీంకోర్టు న్యాయవాది గౌరవ శ్రీ పరాశరన్ గారిచే సన్మానింపబడిన మల్లాది సోదరులు.

# సద్గురు శ్రీ నారాయణ తీర్థ జయంతి మహోత్సవం

స్థానిక రవీంద్రనగర్ లోని శ్రీకంచి కామకోటి పీఠ హరిహర దత్తక్షేత్రం వేదికగా గురువారం సాయంత్రం గాయత్రి మహిళా సంగీత సమ్మండలి, శ్రీకంచి కామకోటి పీఠ హరిహర దత్తక్షేత్రం వారి సంయుక్త నిర్వహణలో గురువారం సాయంత్రం సద్గురు శ్రీ నారాయణ తీర్థ జయంతి మహోత్సవాలు విశేషంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శాసనమండలి సభ్యులు, గుంటూరు లేళ్ళ అప్పిరెడ్డి పాల్గొని కళాకారులను అభినందించారు. కార్యక్రమాలను ముఖ్యఅతిధి లేళ్ళ అప్పిరెడ్డి, కంచి కామకోటి పీఠ హరిహర దత్త క్షేత్రం నిర్వాహకులు చార్టెర్డ్ అకౌంటెంట్ చావలి గణపతి, గాయత్రీ మహిళా సంగీత సమ్మండలి ప్రధాన కార్యదర్శి ఎం. వై. శేషురాణి మరియు కార్యవర్గం వారు జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. అనంతరం తరంగనార్చనలో అనేకమంది స్థానిక కళాకారులు సద్గురు శ్రీనారాయణ తీర్థ తరంగాలను వీనుల విందుగా గానం చేసి అలరించారు. వీరికి వయోలిన్ పై బివిఎస్ఎన్ శ్రీకృష్ణ, పి. జయతి, మృదంగంపై సిహెచ్ సూర్య, చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు. కంచి కామకోటి పీఠ నిర్వాహకులు చావలి గణపతి, గాయత్రీ మహిళా సంగీత సమ్మండలి కార్యవర్గం అతిధులును, కళాకారులను సత్కరించారు.










గాయత్రీ మహిళా సంగీత సన్మండలి
శ్రీ కంచి కామకోటి పీఠ హరి హర దత్తక్షేత్రం
సద్గురు శ్రీ నారాయణ తీర్థ జయంతి మహోత్సవం


గాయత్రీ మహిళా సంగీత సన్మండలి
శ్రీ కంచి కామకోటి పీఠ హరి హర దత్తక్షేత్రం
సద్గురు శ్రీ నారాయణ తీర్థ జయంతి మహోత్సవం


గాయత్రీ మహిళా సంగీత సన్మండలి
శ్రీ కంచి కామకోటి పీఠ హరి హర దత్తక్షేత్రం
సద్గురు శ్రీ నారాయణ తీర్థ జయంతి మహోత్సవం


గాయత్రీ మహిళా సంగీత సన్మండలి
శ్రీ కంచి కామకోటి పీఠ హరి హర దత్తక్షేత్రం
సద్గురు శ్రీ నారాయణ తీర్థ జయంతి మహోత్సవం


గాయత్రీ మహిళా సంగీత సన్మండలి
శ్రీ కంచి కామకోటి పీఠ హరి హర దత్తక్షేత్రం
సద్గురు శ్రీ నారాయణ తీర్థ జయంతి మహోత్సవం


గాయత్రీ మహిళా సంగీత సన్మండలి
శ్రీ కంచి కామకోటి పీఠ హరి హర దత్తక్షేత్రం
సద్గురు శ్రీ నారాయణ తీర్థ జయంతి మహోత్సవం


గాయత్రీ మహిళా సంగీత సన్మండలి

# కాకినాడ వాగ్గేయకార మండపంలో నారాయణ తీర్థ జయంతి ఉత్సవం





కాకినాడ, సర్పవరం, నారద గుండం వద్ద ఏర్పరిచిన వాగ్గేయకార మండపములో తే 29-06-2023 న విదుషి శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి నిర్వహణలో నారాయణ తీర్థ జయంతి మహోత్సవం జరిగింది. ఇందు శ్రీమతులు చిలుకూరు సుబ్బలక్ష్మి, పుష్పా రామమోహనరావు, ప్రభల రాజేశ్వరి, చావలి సూర్యకుమారి, దేవరకొండ విజయలక్ష్మి తరంగగానం చేశారు. సర్వశ్రీ యం. నరసింహమూర్తి వయలెన్ పై, బి.వి.యస్. శర్మ వేణువుపై, వారణాసి శ్రీనివాస్ మృదంగంపై సహకరించారు. కార్యక్రమం మొదట ప్రముఖ గాత్ర సంగీత విద్వాంసులు శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు నారాయణ తీర్థుల జీవిత విశేషాలను సవివరంగా సంగీత ప్రియులకు అందజేసి సంప్రదాయ రీతిలో రెండు తరంగాలను పాడి వినిపించారు. చివరలో సంగీత గురువుల శిష్యబృందాలు తలాఒక తరంగాన్ని పాడి స్వరార్చనలో పాల్గొన్నారు. గానకళ సంపాదకులు శ్రీ మునుగంటి వెంకట్రావు కళాకారులను సభకు పరిచయం చేశారు. సర్వశ్రీ పెద్దాడ రామచంద్రరావు, ఎన్.యఫ్.సి.యల్. కళా మూర్తి, చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ ఏ. రామమోహన రావు, వి.వి.వి.జె. సుబ్బారావు, జి.యస్.కె.డి. వెంకట్రావు, శ్రీమతి వి. పద్మాసుబ్బారావు కళాకారులను సత్కరించారు. కార్యక్రమం విజయ వంతంగా ముగిసింది.



పార్వతి పురం మన్యం జిల్లా కొత్తపట్నం గ్రామం శ్రీదుర్గా మ్యూజికల్ బ్యాండ్ పార్టీ అధినేత శ్రీ పి.వి.రమణమూర్తి వారి గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ త్యాగరాజ స్వామి వారి విగ్రహాన్ని తన సొంత నిధులతో కట్టించారు. వారికి అభినందనలు.




శ్రీసద్గురుసన్నిధి, రాజమండ్రి నిర్వహణలో శ్రీమాన్ కొమాండూరి శేషాద్రి, శ్రీ శౌరిరాజన్, శ్రీవెంకటకృష్ణ ల వాయులీన త్రయం ది.2.6.23న త్యాగరాజ సేవాసమితి ప్రాంగణంలో రక్తిగా సాగింది. సర్వ శ్రీ వి.కమలాకరరావు; శ్రీ కె.యోగీష్ మృదంగ సహకారం అందించారు. కార్యదర్శి శ్రీ శిష్టు మధుసూదన్ కళాకారులను సత్కరించారు.

# హైదరాబాద్ లో శోభాయమానంగా ముగిసిన "హరిదాస జగద్గురువులు" "హరికథా పితామహ" శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాస వర్యుల మరియు "హరికథా కేసరి" "హరికథా ప్రవీణ" కీ. శే. నేతి లక్ష్మీనారాయణ భాగవతుల సంస్మరణ పూర్వక హరికథాగాన మహోత్సవములు.

శ్రీ నారాయణదాసవర్యుల మరియు వారి ప్రియ శిష్యులు కీ. శే. నేతి లక్ష్మీనారాయణ భాగవతుల సంస్మరణపూర్వక హరికథాగాన మహోత్సవములు హైదరాబాద్ లోని నల్లకుంట శ్రీ శృంగేరి శంకరమఠం ప్రాంగణములో ఏప్రిల్ 12 (బుధవారం) నుండి 17 (సోమవారం) వరకు నారాయణదాస విరచిత యదార్ధ రామాయణ హరికథాగానములతో కీ. శే. నేతి లక్ష్మీనారాయణ భాగవతుల కుటుంబ సభ్యుల మరియు అన్నమయ్య పరివారము, ఎస్ పి నగర్, మౌలాలి, హైదరాబాద్ వారి సంయుక్త నిర్వహణలో ఘనంగా ముగిసాయి.

ఏప్రిల్ 12 (బుధవారం) మొదటి రోజు ఉత్సవములకు ముఖ్య అతిధిగా డాక్టర్ యర్రమిల్లి రమాప్రభ గారు (కర్ణాటక సంగీత విద్వాంసురాలు; సెక్రటరీ – ఆంధ్ర మహిళా సభ సంగీత కళాశాల, హైదరాబాద్) విచ్చేసి, సర్వశ్రీ ఎమ్. రాముడు భాగవతులు, నేతి విశ్వేశ్వర రావు, బుర్రా పద్మనాభ శర్మ భాగవతులు మరియు యనమండ్ర వెంకట కృష్ణయ్య లతో కలసి జ్యోతి ప్రజ్వలన గావించి ఉత్సవములను ప్రారంభించారు. డాక్టర్ రమాప్రభ గారు మాట్లాడుతూ నేతి వారు శిక్షణ పూర్తి కాలము దాసుగారి ఇంట్లో ఉండి వారి ఆతిధ్యము పొందిన మహనీయులు అని మరియు గురువు గారి విగ్రహము 1951లో విజయవాడ సత్యనారాయణపురం శివాలయ ప్రాంగణములో ప్రతిష్ఠించి దాసుగారి సేవలో తరించిన మహనీయులు అని కొనియాడారు. నాటి నుండి నేటి వరకు అనగా 72 సంవత్సరములుగా దాసుగారి జయంతి, వర్ధంతి ఉత్సవములు నేటికిని శ్రీవారి శిష్య ప్రశిష్య బృందం ఘనంగా జరిపిస్తున్నారు అంటే అతిశయోక్తిగాదు అని వక్కాణించారు.

అనంతరము, శ్రీ ఎమ్. రాముడు భాగవతుల వారిచే (టీటీడీ, తిరుపతి ఆస్థాన విద్వాంసులు) 'శ్రీరామ జననము' హరికథాగానము జరిగినది.

ఈ ఉత్సవములలో ప్రతీ రోజు ఒక భాగవతులను,భాగవతారిణులనుసన్మానపత్రముతో పాటు దుశ్శాలువ మరియు Rs.1,1116/– తో సత్కరించటం అభినందనీయము. మొదటి రోజున, శ్రీ బోడిగ లక్ష్మీనారాయణ భాగవతుల వారిని 'హరికథా భాస్కర' బిరుదుతో మరియు దుశ్శాలువ, పారితోషికంతో అతిధులు, నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

13 ఏప్రిల్ 2023, గురువారం నాడు, జ్యోతి ప్రజ్వలన అనంతరము శ్రీమతి సప్పా భారతి భాగవతారిణి గారిచే (ఏలూరు) 'సీతా కళ్యాణము' హరికథాగానము జరిగినది. నాటి


ముఖ్య అతిధిగా విచ్చేసిన భారతీయం సత్యవాణి గారు (ప్రముఖ ఆధాత్మిక వేత్తలు) నారాయణదాసు గారు బహుముఖ ప్రజ్ఞాశాలి అని, ఉభయ తెలుగు రాష్ట్రములలో హరికథ ప్రక్రియకు శ్రీకారము చుట్టి బహుళ ప్రచారంలోకి తెచ్చిన మహనీయులు అని, వారి తదనంతరము వారి ప్రియ శిష్యులు 'హరికథా కేసరి' నేతి లక్ష్మీనారాయణ భాగవతులు గురుపరంపరను కొనసాగించి ఆరాధించిన ఘనులు అని తెలిపారు. అనంతరము సత్యవాణి గారి చేతులమీదుగా శ్రీ చేబ్రోలు నారాయణదాస్ భాగవతుల వారిని 'హరికథా భాస్కర' బిరుదుతో, దుశ్శాలువ మరియు పారితోషికంతో అతిధులు, నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

14 ఏప్రిల్ 2023, శుక్రవారం నాడు, జ్యోతి ప్రజ్వలన అనంతరము శ్రీమతి వై. శిఖామణి భాగవతారిణి గారిచే (రామచంద్రపురం) 'శ్రీరామ పాదుకా పట్టాభిషేకము' హరికథాగానము జరిగినది. ముఖ్య అతిధిగా డాక్టర్ వనజ గారు (నృత్య విభాగం అధిపతి, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్) మరియు ఆత్మీయ అతిధిగా డాక్టర్ ఉదయ్ గారు విచ్చేసి హరికథ పరంపరను కాపాడుకోవలసిన ఆవశ్యకతను తెలుపుతూ దీనికి తమవంతు సహకారము ఎల్లప్పుడూ ఉంటుందని తెలియచేసారు. అతిధుల చేతుల మీదుగా శ్రీ గద్వాల కాశీవిశ్వనాధ భాగవతుల వారిని 'హరికథా భాస్కర' బిరుదుతో, దుశ్శాలువ మరియు పారితోషికంతో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

15 ఏప్రిల్ 2023 శనివారం నాడు, జ్యోతి ప్రజ్వలన అనంతరము శ్రీమతి పురాణం విజయలక్ష్మి భాగవతారిణి గారిచే (రాజమండ్రి) 'శ్రీరామ సుగ్రీవ మైత్రి' హరికథాగానము జరిగినది. ముఖ్య అతిధిగా విచ్చేసిన శ్రీ జల్దా విశ్వనాధ జయరాములు భాగవతులు, M.A., B.Ed., (విశ్రాంత ఉపాధ్యాయులు; ప్రధాన కార్యదర్శి – తెలంగాణ హరికథా కళాకారుల సంఘం) మాట్లాడుతూ దాసుగారు హరికథ ప్రక్రియను నృత్య, గీత, వాద్య సహితముగా హిమాలయ శిఖరముల ఎత్తుకు తెచ్చిన మహనీయుడు అని పేర్కొన్నారు. శ్రీ జల్దా విశ్వనాధ జయరాములు భాగవతుల వారిని 'హరికథా భాస్కర' బిరుదుతో, దుశ్శాలువ మరియు పారితోషికంతో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

16 ఏప్రిల్ 2023 ఆదివారం నాడు, జ్యోతి ప్రజ్వలన అనంతరము శ్రీ బుర్రా పద్మనాభ





శర్మ భాగవతుల వారిచే (విజయవాడ) 'హనుమత్సందేశము' హరికథాగానము జరిగినది. ఆత్మీయ అతిధులుగా నారాయణదాసు గారి మునిమనుమరాండ్రు శ్రీమతి ఉపాధ్యాయుల రాజేశ్వరి, శ్రీ ఉపాధ్యాయుల నారాయణదాసు దంపతులు మరియు శ్రీమతి గంటి సావిత్రీదేవి, శ్రీ నరసింహం దంపతులు విచ్చేసారు. శ్రీ ఉపాధ్యాయుల నారాయణదాసు గారు మాట్లాడుతూ దాసుగారి వద్ద యదార్థ రామాయణము ఆరు కాండలు పూర్తిగా అభ్యసించిన దాసవర్యుల ప్రియశిష్యులు నేతి లక్ష్మీనారాయణ భాగవతులు మరియు వాజపేయాజుల సుబ్బయ్యదాసు గురువుగారిచే 'రామాయణ సోదరులు' బిరుదాంకితులుగా తరించిన ధన్యులు అని పొగడినారు. అనంతరము నాటి సన్మాన గ్రహీత శ్రీమతి బండారు నాగలక్ష్మి భాగవతారిణిని అతిధులు, నిర్వాహకులు 'హరికథా సరస్వతి' బిరుదుతో, దుశ్శాలువ మరియు పారితోషికంతో ఘనంగా సత్కరించారు.

చివరి రోజైన 17 ఏప్రిల్ 2023 సోమవారం నాడు జ్యోతి ప్రజ్వలన అనంతరము శ్రీమతి జయంతి సావిత్రి భాగవతారిణి గారిచే (తిరుపతి) 'సామ్రాజ్య సిద్ధి' హరికథాగానము జరిగినది. విశిష్ట అతిధిగా డాక్టర్ ఎన్ అనంతలక్ష్మి గారు ("ప్రముఖ ఆధాత్మిక వేత్తలు"), ముఖ్య అతిధిగా డాక్టర్ ప్రభల జానకి గారు, M.A., M.Phil., Ph.D., D.Litt. (ఠాకూర్ ఫెలోషిప్ గ్రహీత, హరికథా పరిశోధకురాలు) విచ్చేసి నారాయణదాసు గారు రచించిన హరికధలను, కావ్యములను, శతకములను మరియు వివిధ భాషలలో వారికి గల పాడింత్యాన్ని వివరించి పలువిధములుగా ప్రశంసించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరము నాటి సన్మాన గ్రహీత శ్రీమతి కె నాగమణి భాగవతారిణిని అతిధులు, నిర్వాహకులు 'హరికథా సరస్వతి' బిరుదుతో, దుశ్శాలువ మరియు పారితోషికంతో ఘనంగా సత్కరించారు.

రామాయణ హరికథాగాన మహోత్సవములలో భాగవతులు, భాగావతారిణులు పాడిన కొన్ని ముఖ్యమైన కీర్తనలు, వాటి రాగములు క్రింద ఉదాహరించ బడినది.

'శ్రీరామ జననము' – రక్షించు రక్షించు మా దొర (సింహేంద్ర మధ్యమం), ఎవడవురా? మా కుమారుడు ఏడి (నాట), ఏమందుమయ్యో,





యెట్లుందుమయ్యో, యెందేగినావోకొడుకా (శుభ పంతువరాళి), ప్రతిన సేతు నేను దాశరధినై సల్పెదను (పూరీ కళ్యాణి), అంగదేశమున అవనినాథా కఅవు పుట్టె (సారంగ), ధన్యులమైతిమి మీ సందర్శమున (మధ్యమావతి).

'సీతా కళ్యాణము' – సీతా కల్యాణ విశేషవినోదము చెవుల విందుగా విన్పించెద నాలింపవలయు (కళ్యాణి), నీ సాయము కోరుటకు ఇటు వచ్చితి (కానడ), ఏరా ఇంత నక్కవినయం (అఠాణా), నీ పదంబుతాకినంత (కేదార గౌళ), చూడుమా ఇతని (మోహన), వెదకిరావే వే వేగ బోవే, ముదితరో ఇటువంటి పురుషుడెందున్నాడో (బేహాగ్), కన్నవారలెంత ధన్యులో (శంకరాభరణం).

'శ్రీరామ పాదుకా పట్టాభిషేకము' – రఘుకులవర్ధన రామచంద్రా (తోడి), రామచంద్ర సీతామనోహర రఘుకుల జలధిశశీ పరమాత్మా (బేగడ), ఔరారా భరతుడెంత దుండగీడు శ్రీరాముని మీద దండెత్తినాడు (మోహన), శ్రీరామచంద్రా శ్రీరామచంద్రా సీతామనోహరా శ్రీరామచంద్రా (భూపాల), అదిగో మన అన్నయ్య అకట ఎంత చిక్కి పోయె (బిలహరి),.


'శ్రీరామ సుగ్రీవ మైత్రి' – రామా కోమలమేఘశ్యామా రవికులాబ్ధిసోమా గుణధామా (కాంభోజి), రామా రామా రామా (శివరంజిని), హనుమంతుడ నీపాదసేవకుడ (షణ్ముఖ ప్రియ).

'హనుమత్సందేశము' – రామా రఘుకుల జలనిధి సోమా (యదుకుల కాంభోజి), హనుమ నాకు నీకన్న ఆప్తుడు ఎవడన్నా (నీలాంబరి), రామా రఘుకుల వార్నిధిసోమా రాక్షసభీమా మేఘశ్యామా (భైరవి), రామకరుణ అపార భవాంబుధి (పూరీ కళ్యాణి), ఓ ఆంజనేయుడ (భూపాల), పరిహసించ కింతయు నీ బాలకు బలమని యెంచకు (అఠాణా).

'సామ్రాజ్య సిద్ధి' – అన్నా మన్నించుమా (పూరీ కళ్యాణి), నిను చంకలోపెట్టి నీయాలి జేపట్టి (అఠాణా), అవురౌరా క్రూర రాక్ష సాధమా నినుఁగాచుకొనుమ (నాట), తమ్మీ లేమ్మా (కేదారగౌళ), శుభవార్త ! విజయంబు ! సుఖము శ్రీరాఘవులకు (ఆనంద భైరవి).

యీ హరికథాగానములకు సర్వశ్రీ డాక్టర్ పాణ్యం దక్షిణామూర్తి గారు (విజయవాడ),





ఆర్. సుబ్రహ్మణ్యం గారు (ఖమ్మం) వాయులీన సహకారం; ఆర్. సుధాకర్ గారు (ఖమ్మం), కాపవరపు సుబ్బారావు గారు (పెద అమిరం) మృదంగ సహకారం అందించారు.

యీ హరికథా మహోత్సవములలో పాల్గొన్న కళాకారులందరికీ నేతివారి కనిష్ట పుత్రులు బ్రహ్మశ్రీ నేతి వెంకట నరసింహ శర్మ (87 సంవత్సరములు) నూతన వస్త్రములతోను మరియు శ్రీ శృంగేరి శంకరమఠం సంస్థానం, నల్లకుంట, హైదరాబాద్ శాఖాధిపతి శ్రీ కె కృష్ణారావు మహోదయుల తరపున కార్యాలయ సహాయకులు శ్రీ డి సునీల్ కుమార్ గారు పాల్గొన్న కళాకారులను దుశ్శాలువాలతోను ఘనంగా సత్కరించారు.

శ్రీ బుర్రా పద్మనాభ శర్మ భాగవతులు మరియు శ్రీ యనమండ్ర వెంకట కృష్ణయ్య (అన్నమయ్య పరివారము వ్యవస్థాపకులు) కార్యక్రమ సమన్వయ కర్తలుగా వ్యవహరించి ఉత్సవములకు శోభ చేకూర్చారు.

నేతివారి మనుమలు, మనుమరాండ్రు సర్వశ్రీ విశ్వేశ్వర రావు, పాండురంగ శర్మ, లక్ష్మీనారాయణ, నటరాజ శర్మ, శ్రీనివాస్, కామేశ్వర రావు, ఉమాదేవి, సుజాత, పద్మజ, శారద, పద్మ, సీతామహాలక్ష్మి, నాగమణి, మునిమనుమరాలు శ్రీమతి సరళ ప్రభృతులు; అన్నమయ్య పరివారము వ్యవస్థాపక బృందం సర్వశ్రీ కందుకూరి వెంకట సుబ్రహ్మణ్యం దంపతులు మరియు ఆకుండి మురళీకృష్ణ దంపతులు యీ హరికథా మహోత్సవములలో పాల్గొని జయప్రదము చేసినారు.

! శ్రీరామ జయం ! మంగళం మహత్ !!!







# విశాఖ మ్యూజిక్ అకాడమి, విశాఖపట్నం

## పద్మవిభూషణ్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ సంగీత రచనలపై అకాడమీ నిర్వహించిన గాత్రసంగీత పోటీలు - ఫలితాలు

వాగ్గేయకారులైన సంగీత త్రిమూర్తులు త్యాగరాజు, ముత్తుస్వామి దీక్షితులు, శ్యామశాస్త్రి గారల తరువాత ప్రస్తుతకాలానికి చెందిన వాగ్గేయకారులలో ప్రముఖులు డా. మంగళంపల్లి బాలమురళీకృష్ణ అంటే యేమాత్రం అతిశయోక్తికాదు.

ఆలోచనామృతమూ, ఆపాతమధురమూ అయినటువంటి ఆయన సంగీతరచనలు వర్ణములు, కృతులు, తిల్లానాలు అసాధారణమైన విలువలు గలిగినవనడంలో సందేహంలేదని ప్రఖ్యాత సంగీతజ్ఞులు వక్కాణించడం జరిగింది. అటువంటి మహావాగ్గేయకారుని రచనలు తెలుగువారే కాక దక్షిణాత్య సంగీతకళాకారులందరూ తమ సంగీత సభలలో ప్రదర్శించాలంటే, ఆ రచనలకు అధికమైన ప్రాముఖ్యతను మనం చేకూర్చగలగాలి. లబ్ధప్రతిష్ఠులైన కళాకారులేకాకుండా, వర్ధిష్ణు కళాకారులుకూడా మంగళంపల్లివారి రచనలపట్ల దృష్టిపెట్టి, సాధనచేయాలి.

ఆ లక్ష్యం వైపు అడుగులువేస్తూ, విశాఖ మ్యూజిక్ అకాడమీ తొలిసారిగా గతయేడాది మంగళంపల్లి బాలమురళీకృష్ణ రచనలపై గాత్రసంగీత పోటీలకు శ్రీకారం చుట్టి, విజయవంతంగా మూడు విభాగాలలో పోటీలను నిర్వహించింది.

ఈ పోటీలను ప్రతియేటా నిర్వహించాలన్న దీక్షతో ఈ యేడాదికూడా జూన్ నెల 16, 17తేదీలలో అదే ఏకాగ్రతతో నిర్వహించి మంచి ఫలితాలను రాబట్టుకుంది.

గతయేడాది కేవలం ప్రత్యక్షంగా విశాఖలో వేదికపైన మాత్రమే పాడాలని నిర్దేశించిన అకాడమీ, ఈయేడు మరికాస్త విస్తృతపరచే అభిప్రాయంతో పోటీదారులు అంతర్జాల మాధ్యమంలో కూడా పాల్గొనవచ్చని ప్రకటించింది. అయితే యీ పోటీదారులు రెండుతెలుగురాష్ట్రాలకు సంబంధించినవారై, ఏ భాషకు చెందినవారైనా, వారు ప్రపంచంలో యే ప్రాంతంలోనున్నా అర్హులేనన్నది ప్రాథమిక నిబంధన. పోటీ దారులలో ఉత్సాహం పెల్లుబికి ఎక్కువసంఖ్యలో పోటీలో పాల్గొనడానికి ప్రకటించిన వెంటనే దరఖాస్తులు రావడం అకాడమీకి చాలా సంతోషాన్ని కలిగించింది.

రెండు నెలల ముందుగా పోటీలవివరాలు అకాడమీ ప్రకటించిన అనంతరం, విశాఖలో పోటీలో పాల్గొనడానికి ముందుకువస్తూన్న ఎంతో మంది గాత్రసంగీత విద్యార్థులూ, కళాకారులూ డా. మంగళంపల్లి బాలమురళీకృష్ణ రచనలను అభ్యసించడానికి వీలుగా విశాఖలో డా. గౌరి రామ్మోహన్, డా. మండపాక శారద వంటి విద్వాంసులు నిర్వహించిన "వర్క్ షాప్" లు ఎంతో ప్రయోజనకారి కావడమేకాక పోటీలపట్ల ఆసక్తినిపెంచి రచనలను సాధనచేయడానికి ఉపయోగకరించాయి.

జూన్ 16-17 తేదీలలో అకాడమీ కోశాధికారి శ్రీ వీరఘంట చంద్రశేఖర్ గారి సౌజన్యంతో వారిగృహంలో వేదికపై ఈ పోటీలు ఉదయం 9గం. నుండి సాయంత్రం 4.గం. వరకూ నిర్వహించడం జరిగింది. మొదటి రోజైన 16వతేదీన ఉదయం 8గం.

కే ప్రత్యక్షంగా వేదికపై పాల్గొనబోయే పోటీదారులు చేరడంతో ఈ పోటీ యువ కళాకారులలో ఎంత ఆసక్తిని కలిగించిందో స్పష్టమైంది.

రెండు రోజులలో అకాడమీ ముందుగానే తెలియజేసిన విధంగా మూడు విభాగాలలో ఈ పోటీలను నిర్వహించి, రెండవరోజు చివరలో ఒక్కొక్క విభాగంలో విజేతలను ప్రకటించడంతో అకాడమీ పోటీలు ముగిసినట్లు తెలియజేసింది. రెండు రోజులలో మధ్యాహ్నం భోజన సదుపాయాలను అందరకూ ఎంతో ఆదరంతో యేర్పాటు చేసిన శ్రీమతి లలిత చంద్రశేఖర్, శ్రీ వీరఘంట చంద్రశేఖర్ దంపతులకు అకాడమీ ధన్యవాదాలు తెలియజేసింది.

పోటీల వివరాలు ఈవిధంగా ఉన్నాయి.

**కేటగరీ - 1**

12 - 18 సం. వయోపరిమితిగల వారు 10ని. సమయంలో మంగళంపల్లివారు రచించిన ఒకవర్ణం, ఒక కీర్తన వినిపించవలసి ఉంటుంది. ఈ పోటీలో 16మంది అభ్యర్థులు పాల్గొనడం జరిగింది

**కేటగరీ - 2**

18 - 25 సం. వయోపరిమితి గలవారు 15ని. సమయంలో మంగళంపల్లివారు మేళకర్త రాగాలలో రచించిన ఒక కీర్తన, ఒక తిల్లానా వినిపించవలసి ఉంటుంది. ఈ పోటీలో 11మంది అభ్యర్థులు పాల్గొనడం జరిగింది

**కేటగరీ - 3**

25 - 35 సం. వయోపరిమితిగలవారు 20ని. సమయంలో మంగళంపల్లివారు రచించిన ఒక కీర్తనను మనోధర్మం జోడించి వినిపిస్తూ, ఒక తిల్లానాను వినిపించాలి. ఈ పోటీలో ఇరువురు అభ్యర్థులు పాల్గొన్నారు.

న్యాయనిర్ణేతలు, రసజ్ఞులైన ప్రేక్షకులు, పోటీలో పాల్గొన్న అభ్యర్థులందరూ నిబద్ధతతో చాలా శ్రద్ధగా తమతమ అంశాలను ఎన్నుకొని గురువులవద్ద అభ్యసించి, సాధనచేసి గానంచేసినట్లుగా అభిప్రాయాలను వెలిబుచ్చడం అకాడమీకి చాలా ఆనందం కలిగించింది.

ప్రఖ్యాత గాత్రసంగీత విదుషీమణులైన డా. గౌరీ రామ్మోహన్, డా. మండపాక శారద, శ్రీమతి వి. లలిత చంద్రశేఖర్ గారలు న్యాయనిర్ణయ బాధ్యతను స్వీకరిస్తూ, న్యాయనిర్ణేతలుగా వ్యవహరించినందుకు అకాడమీ ముఫ్వురకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది

**న్యాయనిర్ణేతల న్యాయనిర్ణయం**

**కేటగరీ - 1**

**మొదటి బహుమతి -**

అనఘ కృతి (హైదరాబాదు) - 5000/-

**రెండవ బహుమతి -**

శిష్ట్లా శ్రీప్రణతి (విశాఖ) - 3000/-

**మూడవ బహుమతి-**

రమాకాంత్ (హైదరాబాదు) - 2000/-

**కన్సోలేషన్ -**

కుమారి మునగాల జోషిక (కాకినాడ) -1500/-
కుమారి S.P.హసిని లక్ష్మి (UAE) - 1500/-
చి. సాయిసంపత్(విజయనగరం) -1500/-

**కేటగరీ - 2**

**మొదటి బహుమతి -**

కుమారి కర్రా నాగవైష్ణవి(విశాఖ)- 5000/-

**రెండవ బహుమతి -**

కుమారి కె. గాయత్రి వరేణ్య(విశాఖ)- 3000/-

**మూడవ బహుమతి -**

కుమారి ఆర్. మహతి(విశాఖ) – 2000/-

**కన్సోలేషన్ -**

చి. మునురు శ్రీకాంత్(హైదరాబాదు) – 1500/-

చి. అమరవాది శ్రీవాత్సవ (హైదరాబాదు)–1500/-

**కేటగరీ - 3**

మొదటి బహుమతి స్థాయి ఎవరికీ లేనందు వలన రెండవ బహుమతి యిరువురికీ యీయడం జరిగింది.

1. కుమారి Ch. క్రిష్ణవేణి (వరంగల్) – 5000/-
2. కుమారి యడవిల్లి భావన(విశాఖ) – 5000/-

బహుమతులను ప్రకటించే సమయంలో న్యాయనిర్ణేతలు పోటీలో పాల్గొన్నవారందరినీ ఉత్సాహపరుస్తూ, "నిజంగా సాధనచేసి తమ ప్రతిభను చూపిన అభ్యర్థులందరూ విజేతలేననీ, కానీ నిబంధనలు, సంప్రదాయాలకు బద్ధులై ఒకటీ అరా పాయింట్ తేడాలతో బహుమతులను నిర్ణయించడమైనదనీ, అదికూడా చాలా ఆలోచించి, ఎన్నో సున్నితమైన విషయాలను కూడా దృష్టిలోనుంచుకొని చేయవలసివచ్చిందనీ" చెప్పడం అభ్యర్థులకు నిర్వాహకులకూ సంతృప్తినిచ్చింది.

పద్మవిభూషణ్ మంగళంపల్లి బాలమురళీ కృష్ణ జన్మదినమైన జూలైనెల 6వ తేదీన అకాడమీ నిర్వహించబోయే ప్రత్యేక కార్యక్రమంలో, ఈ ప్రథమ బహుమతి విజేతలకు వేదికపై తమప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పిస్తూ, బహుమతులను అకాడమీ అందిస్తుందని కార్యదర్శి శ్రీ యమ్మెస్ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ పోటీల విజేతలకు అకాడమీ అందించే నగదు బహుమతులన్నిటికీ అకాడమి కార్యవర్గ సభ్యులే ఉత్సాహంతో ముందుకువచ్చి ఆర్థికంగా చేయూతనీయడం గమనించదగ్గ విషయం.

పోటీలలో అభ్యర్థులు బాలమురళీకృష్ణ రచించిన మంచి సాహిత్యం గల రచనలను అపురూపమైన రాగాలలో స్వరపరచిన అంశాలను ఎన్నుకొని గానం చేయడం వారి గురువుల అభిరుచిని, ఆసక్తిని, శ్రద్ధను తెలియజేసింది. వర్ణాలలో గంభీరనాట, అమృతవర్షిణి, తోడి, సౌరాష్ట్ర, రామప్రియ, షణ్ముఖప్రియ వంటి రాగాలనూ, కీర్తనలలో గురుప్రియ, బహుదారి, లవంగి, హైమవతి, సుచరిత, ఆరభి, ధర్మవతి, వంటిరాగాలు కేటగరీ – 1 లో పాడిన చిన్నారులు ఎంచుకోవడం గమనించదగినది.

**అలాగే కేటగరీ -2 అభ్యర్థులు**

కీర్తనలకోసం సుచరిత, నాగానందిని, సేనాపతి, కల్యాణి, షణ్ముఖప్రియ, వాచస్పతి, హైమవతి, వంటిరాగాలను, తిల్లానాలకై హిందోళ, అహీర్ భైరవి, రాగతాయమాలిక, బృందావని, కదనకుతూహలం, వంటి విలక్షణమైన రాగాలను ఎన్నుకున్నారు.

కేటగరీ – 3 లో కూడా తోడి, కల్యాణి, వంటి రాగాలలో మనోధర్మం ప్రదర్శించారు అభ్యర్థులు.

ఈ పోటీలద్వారా అకాడమీ రెండు ప్రయోజనాలను ముఖ్యంగా ఆశించింది. మొదటిది గొప్పసాహిత్య సంగీత విలువలు గలిగిన మంగళంపల్లివారి రచనలన్నిటినీ వెలుగులోనికి తీసుకొనిరావడం, రెండవది వర్ధిష్ణు కళాకారులు వేదికపై తమప్రదర్శనలలో మంగళంపల్లివారి రచనను ఒక్కటైనా సమర్పించేలా చేయడం.


ఈపోటీలు ఆ లక్ష్యంవైపు నడిపిస్తున్నాయనే నమ్మకం కలిగింది.

ఫలితాల ప్రకటన అనంతరం ఎంతో ఆనంద కరమైన వాతావరణంలో కార్యక్రమం ముగిసింది.

**వియస్సెన్మూర్తి**

విశాఖ మ్యూజిక్ అకాడమి

# నివాళి



## దివికేగిన 'సంగీత సాహిత్య విశారదులు'

# రేగిళ్ళ సత్యనారాయణమూర్తి

పిఠాపురం లో ప్రముఖ పండితులు, సంగీత సాహిత్య రంగాలలో నిష్ణాతులు, కవి, విశ్రాంకాకిత తెలుగుభాషోపాధ్యాయులు శ్రీ రేగిళ్ళ సత్యనారాయణమూర్తి గారు ది.18.6.2023 ఉదయం వయోభారంవల్ల పరమపదం చేరారు. పిఠాపురం రాజాస్థానంలో వారి పూర్వీకులు విద్వాంసులుగా మన్ననలు పొందారు. వారి తండ్రిగారు కీ॥శే॥ రేగిళ్ళ సుబ్బారావు గారు అటు హిందుస్థానీ సంగీతంలోను ఇటు కర్ణాటక సంగీతంలోను ప్రావీణ్యమున్నవారు. ఈ నేపథ్యంలో శ్రీ సత్యనారాయణమూర్తి అటు తెలుగు పండితులుగా, ఇటు కవిగా రాణించి చక్కని పేరు సంపాదించుకున్నారు. వారి రచన "హంసవాహన శతకం'' పండిత ప్రశంసలనందు కొన్నది. పలు సంగీత సభలలో వారి సంగీత కచేరీలు ప్రాభవాన్ని సంతరించుకొన్నాయి. ఎందరికో సంగీత శిక్షణ ను అందజేశారు. సాంప్రదాయ పరిరక్షణలో వారి సేవలు నిరుపమానమైనవి. గానకళకు పలు సంగీత సంబంధమైన వ్యాసాలను కూడా వీరు అందించారు.

వారి మరణం సంగీత లోకానికి తీరని లోటు.

"గానకళ" వారి కుటుంబసభ్యులకు సహానుభూతిని తెలుపుకొంటున్నది.



# నివాళి



### ప్రముఖ కంజిర, మృదంగ విద్వాంసులు

## కెవివిఎస్ఎన్ మూర్తి

ప్రముఖ కంజిర, మృదంగ విద్వాంసులు కెవివిఎస్ఎన్ మూర్తిగారు 1.7.2023 రాత్రి స్వల్ప అస్వస్థతతో పల్లిపాలెంలో పరమపదించారు. గత యాభై సంవత్సరాలుగా కంజిర వాయిద్యకులుగా వారు విశేషప్రాచుర్యం పొందారు. తీరాంధ్రదేశంలోనే కాక దేశవిదేశాలలో విస్తృతంగా అనేక లయవాయిద్య కచేరీలలో కంజిరపై, మృదంగంపై సహకారం అందించి ప్రశంసలందుకొన్నారు. తమిళ విద్వాంసులకు కూడా వారివాయిద్య సహకారం మెప్పు పొందింది. ఉద్దానం, కవిటి గ్రామాల్లోని సంగీత సభలలో ఎందరో కళాకారులు పాల్గొనడానికి వారందించిన సహకారం గణనీయమైనది. తెలుగు పండితులుగా వారివృత్తి ప్రారంభమై, గజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా వారు పదవీ విరమణ గావించి, స్వగ్రామం పల్లిపాలెంలో నివాసం ఏర్పరచుకొన్నారు. అవకాశం చిక్కినప్పుడల్లా వారిగ్రామంలో కూడా సంగీతసభలు ఏర్పరచేవారు. సరస సంభాషణాచతురులు, సహృదయులు. వారికి గానకళ నివాళులు అర్పిస్తున్నది.




విశాఖ మ్యూజిక్ అకాడమీ విశాఖలో 30-04-2023 న డా. మండపాక శారదగారి నేతృత్వంలో జరిగిన సంగీత కార్యక్రమ దృశ్యం.




తెనాలి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేసన్ ఆధ్వర్యములో సన్మానింపబడిన సీనియర్ సంగీత విద్వాంసులు శ్రీ తాడేపల్లి లోకనాథ శర్మ దంపతులు.




తూర్పుగోదావరి జిల్లా పెనుగుదురు గ్రామ శివాలయంలో శ్రీ బి.వి.యస్. శర్మ వేణుగాన కచేరి. శ్రీ యం. నరశింహమూర్తి, శ్రీ కె. సూరిబాబు వాద్య సహకారాలు.



21-6-2023న గుంటూరు ప్రభుత్వ సంగీత నృత్యపాఠశాలలో మల్లాది సోదరులు శ్రీరామ్ ప్రసాద్, శ్రీ రవికుమార్ గాత్రయుగళ కచేరి దృశ్యం.



గుంటూరు గాయత్రీ మహిళా సంగీత సన్మండలికి సారథ్యం వహిస్తున్న మహిళా రమణులు.



సంగీత క్షీరసాగరం హైదరాబాదు వారి నిర్వహణలో 30-05-2023న శ్రీ ఉప్పలపాటి అంకయ్య, విదుషి శ్రీమతి బి. లలిత సంస్మరణ గా జరిగిన శ్రీ దుడ్డు సీతారామయ్య వీణకచేరి. ఎన్. సోమయాజులు మృదంగం, శ్రీ యం. చంద్రకాంత్ ఘటం.

Editor & Publisher : Ganakala, M.Venkatarao
30-1-29, Rangayyanaidu St, Kakinada - 1, Cell, 9441488721